ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phones: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం ★ ★

Regd. A-369

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

బ్యాజులర్ 99 అం॥ వరకు కాలం అం॥ 18	4-00
కంట్రాక్టు 100 అం॥ 12 నెలలకు	3-00
కంపెనీలు టెండర్లు, కోర్టు నోటీసులు	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	4-00

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

110641
Dept. of Information and Public Relations, Hyd. A. P.

ఆంధ్రభూమి చందారేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-50
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-20

సంపుటి:3 సంచిక 250 * సికిందరాబాద్ 14-6-1963 శుక్రవారం * 6 పేజీలు: 7 నయా పైసలు

స్వాతంత్ర్య సంరక్షణే జాతి ప్రథమ కర్తవ్యం

పుదుచ్చేరి బహిరంగ సభలో ప్రధాని ఉద్బోధ

శాంతియుత జీవనమే ఇండియా అభిమతమని ఉద్ఘాటన

పుదుచ్చేరి జూన్ 13 (పి.టి.ఐ)

చైనీస్ దాడి కారణంగా సైనిక పాటవాన్ని పెంపొందించుకోవలసి సమయమై యోచించవలసి వచ్చినప్పటికీ, సైనికతత్వాన్ని అలవర్చుకోవాలనీ లేక సైనికవాహనాలను పూనుకోవాలనీ ఇండియాకు ఏమాత్రం లేదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ ఉద్ఘాటించారు.

విదేశీ దాడులకు ఆత్మరక్షణ, స్వేచ్ఛా, ప్రాదేశిక సమగ్రతా పరిరక్షణ శాంతి ప్రధమకర్తవ్యమని ప్రధాని అన్నారు.

నేడిక్కడ ద్రవ్యోండమైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, ఆత్మరక్షణచేసుకోలేని ప్రతి జాతి బలహీనమైన ఇతరుల పెత్తనానికి తలఒగ్గవలసి వస్తుందని ప్రధాని అన్నారు

అంటే ఇండియా సైనిక చర్యలకు ఉద్యుక్తమౌతున్నదని అర్థం కాదు. ప్రపంచానికి ప్రత్యేకించి అణ్వస్త్రాల కారణంగా నేడు శాంతి అత్యంతావశ్యమనే మనం ఇప్పటికీ భావిస్తున్నాము. బలవత్తరంగా రూపొందినప్పుడే ఇండియా శాంతికి దోహదం చేయగలదు అని ప్రధాని అన్నారు.

పుదుచ్చేరి, గోవా ఇండియన్ యూనియన్‌లో విలీనం కావడంతో రాజకీయ విప్లవం పూర్తయినదనీ, అదనంగా మరే భూభాగాన్ని కబ్జాలోకి తీసుకోవాలని ఇండియా కోరడంలేదు, పొరుగు దేశాలతో శాంతినే మనం కాంక్షిస్తున్నాం. అయితే పాకిస్తాన్‌వంటి పొరుగు దేశాలు ఇండియా అంటే శాశ్వత భయపడుతున్నట్టు నటిస్తూ ఇండియా తమపై దాడి చేస్తుందని చెబుతుంటాయి. వాటికి మిగిలినవారందరికీ కూడా పొరుగు

(మిగతా 8వ పేజీలో)

విశ్రాంతికై ఈనెల 18న ప్రధాని నెహ్రూ శ్రీనగర్ రాక

శ్రీనగర్, జూన్ 13 (పి.టి.ఐ)

ప్రధాని నెహ్రూ ఈ నెల 18 వ తేదీన ఇక్కడకు వస్తారు. హారంరోజుల పాటు ఆయన ఇక్కడ విశ్రాంతి తీసుకుంటారు.

చైనా-పాక్ సరిహద్దు నిర్ణయ విధానాలపై సర్వేయర్ల చర్చలు

రావల్పిండి, జూన్ 13 (పి. టి. ఐ)

చైనా సింకియాంగ్‌కూ పాక్ ఆక్రమిత కాశ్మీర్‌కూ మధ్య సరిహద్దుల నిర్ణయానికి విధానాలు రూపొందించే నిమిత్తం ఇరుదేశాల సర్వేయర్లు మురీలో చర్చలు జరుపుతారు.

పాకిస్తాన్ సర్వేయర్ జనరల్ తోటి, విదేశాంగ శాఖాధికారుల తోటి కరాచీలో ప్రాథమిక చర్చలు జరిపి చైనా సర్వే జట్టు గత రాత్రి ఇక్కడికి వచ్చింది.

ఖాకీదార్లకు ఓటుహక్కు నిరాకరణ

ప్రతిపాదనకు రష్యా వ్యతిరేకత

ఐక్యరాజ్యసమితి, జూన్ 13 (రాయిటర్)

సమితికి తెల్లించవలసిన సొమ్ము రెండేళ్లు అంతకంటె ఎక్కువకాలం తరవాతకూడా చెల్లించకపోతే ఐక్యరాజ్య సమితిలో ఆ రాజ్యానికి ఓటుహక్కుఉండరాదనే వాదనను రష్యా ప్రతినిధి నిన్న త్రోసివుచ్చారు.

ఖాన్‌కు పూర్తి స్వస్థత

బొంబాయి, జూన్ 13

రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు పూర్తివిశ్రాంతి తీసుకుంటున్నారు. శ్రీ చవాన్ "పూర్తిగా కోలుకున్నారు" అని ఆయన కార్యదర్శి విలేకరులతో అన్నారు.

రేపు సాయంత్రంవరకూ ఎవరూ ఆయనను కలుసుకోరాదని డాక్టర్లు చెప్పారు.

స్వాజిలాండ్‌లో సమ్మె అణచివేతకు బ్రిటిష్ సేనల చేరిక

యంబాబెన్, జూన్ 13 (రాయిటర్)

కెన్యానుండి బ్రిటిష్ సైనికదళం నేటి ఉదయం ఇక్కడకు వచ్చింది.

ఆఫ్రికన్ నేషనలిస్టు ఎన్‌గ్వెను నేషనల్ లేబరేటరీ కాంగ్రెస్ పాలుగు రోజులక్రితం ఇచ్చిన సమ్మె పిలుపును పురస్కరించుని బ్రిటిష్ రక్షిత ప్రాంతమైన ఈ స్వాజిలాండ్ రాజధానికి ఈ సేనలు వచ్చాయి

మూతన రాజ్యాంగాన్ని తిరస్కరించాలని, రోజుకు ఒక్కషిల్లింగ్ కూలి ఇవ్వాలనీ, గత శనివారం నాడు అరెస్టుచేసిన 12 మంది సమ్మెదారులను అరెస్టు చేయాలనీ ఈ పార్టీ కోరింది,

దాదాపు ఇదే సమయంలో 84 అదనపు పోలీస్ దళాలు కూడా బెచువానాలాండ్ నుండి ఇక్కడకు చేరారు.

బాష్పవాయువు గ్రెనేడ్లు బెత్తము పుచ్చుకుని సాయుధ పోలీసులు పొరుగు ప్రావిన్సులాండ్ రాజధాని నగరమైన ఈ యంబాబెన్‌లో గస్తీ తిరుగు తున్నారు

ఇండియా, బ్రిటన్ మైత్రికి సన్నిహిత సహకారమే తార్కాణం

కెనడా చిత్రకళా ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ ఎలిజబెత్‌రాణి అభిభాషణ

లండన్ జూన్ 13 (రాయిటర్)

గత మూడువందల ఏళ్ళ కాలం "వ్యక్తిగత స్నేహ వాత్సల్యాలు" చెలరేగిన్న భారత బ్రిటిష్ ప్రజలమధ్య "ప్రత్యేక సంబంధం" ఉన్నదని బ్రిటిష్ రాణి ఎలిజబెత్ నేడు ఇక్కడ అన్నారు.

కెనడా చిత్రకళ పంచమ ద్వివార్షిక ప్రదర్శనల ప్రారంభోత్సవంలో ప్రసంగిస్తూ రాణి ఎలిజబెత్ పైవిధంగా అన్నారు

కెన్సింగ్టన్ కామన్‌వెల్త్ ఇన్‌స్టిట్యూట్‌లో ఈ ప్రదర్శన ఏర్పాటు చేసారు.

భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌తో పాటు రాణి ఎలిజబెత్ ఎడింబరో ప్రభువు కూడా ఈ ప్రదర్శనకు వచ్చారు.

భారత, బ్రిటన్ సంబంధాలనుగురించి ఆమె ఇంకా ఇలా అన్నారు

"అన్ని సంఘటనలూ సూక్ష్మంగానూ, క్లిష్టరహితంగానూ అర్థమయేట్టుగానూ ఉండాలని కోరే చరిత్రకారులకు ఈ సంబంధాలు నిరాశాజనకమే

"అన్ని సంఘటనలనూ ఒకే విధంగా వివరిద్దామనుకొనే వారికి మాత్రం ఇది తికమక కలిగిస్తుంది

"వాస్తవంగా విభిన్నత వైరుధ్యం, అశ్చర్యాలతోటేనూ సంబంధం నిండి ఉన్నది. అయితే మొదటి నుండీ ఈ విధంగానే కొనసాగినప్పటికీ ఇరువురి మధ్య వ్యక్తిగత స్నేహ వాత్సల్యాలు ఉన్నాయి

"సైనిక పరిపాలన వైద్య విద్యా మొదలైన పెక్కు రంగాలలో పరస్పర విశ్వాసం, అవగాహన మాఉభయులమధ్య అభివృద్ధి చెందింది. మా ఉభయుల భవితవ్యంపైన ప్రపంచ చరిత్ర గతిపైన దీని ప్రభావం పడింది

"అయితే అభిప్రాయ భేదాలు నిర్ణయాలలోతప్పులు పొరపాట్లు తటస్థించి ఉండవచ్చు. కానీ గత చరిత్రను పరిశీలిస్తే ఒకరి నిజాయితీని మరొకరు గుర్తించి ఆశయాన్ని ఆమోదించినట్టు స్పష్టమవుతుంది.

"స్వాతంత్ర్య సంప్రదింపులలో మనస్తాపం అనివార్యమైనప్పటికీ ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామానంతరం భారత బ్రిటన్‌ల మధ్య స్నేహ సంబంధాలు పటుతరమయ్యాయని రుజువైనది "తరువాత, ఇండియా రిపబ్లిక్ దేశంగా అవతరించి, కామన్‌వెల్త్ సభ్య దేశంగానే ఉన్నప్పుడు మా సంబంధాలు తల్లి కొందులు కాకుండా ఉండేందుకు

(మిగతా 5వ పేజీలో)

అంతర్జాతీయ కార్మిక మహాసభ సమావేశం వాయిదా

జెనీవా, జూన్ 13 (ఎ ఎఫ్.పి.)

అంతర్జాతీయ కార్మిక మహాసభ నేటి సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. దక్షిణాఫ్రికా సమస్యపై మహాసభనుండి తాము వెళ్ళిపోతామని ఆఫ్రికారాజ్యాల ప్రతినిధుల హెచ్చరికలతోటే ఈ సమావేశం వాయిదా పడినదని వదంతులు వ్యాపించాయి.

దక్షిణాఫ్రికా ప్రతినిధి ప్రసంగించడానికి యత్నించగా ఆఫ్రికారాజ్యాల ప్రతినిధులు ఆక్షేపణ తెలిపారు ఈ గొడవ అనంతరం నిన్నటి సమావేశం వాయిదా పడింది.

మధ్యప్రదేశ్‌లో బందిపోటు నాయకుని కాల్చివేత

భోపాల్, జూన్ 13 (పి.టి.ఐ.)

మధ్యప్రదేశ్‌లో పేరు మోసిన బందిపోటు నాయకుడు పోజాసింగ్‌ను, అతని నలుగురు అనుచరులనూ పోలీసులు కాల్చివేసినట్టు ఇక్కడకు చేరిన అధికార సమాచారంద్వారా తెలుస్తున్నది.

బందిపోటులనుండి తుపాకులు రైఫిల్స్, 60 కేండ్ల మందును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ప్రజలు కోరితే రాజీనామాకు సిద్ధమే

ప్రతిపక్షాల నవాలుకు ప్రధాని సమాధానం

మదరాసు, జూన్ 13 పి.టి.ఐ

ఒకటి రెండు నియోజక వర్గాలలో విజయం లభించిందో లేదో కాని అప్పుడే కొన్ని ప్రతి పక్షాలకు మైకంకమ్మి తనను రాజీనామా చేయమనడం మొదలుపెట్టాయని ప్రధాని నెహ్రూ నేడిక్కడ అన్నారు.

తనంతట తాను రాజీనామా చేయాలని అనుకొంటేనో లేదా తాను రాజీనామా చేయాలని ప్రజానీకం కోరితేనో తాను రాజీనామా చేయగలనని శ్రీ నెహ్రూ అన్నారు.

నేటి పరిస్థితులలో తాను ప్రధానిగా ఉండడంవల్ల దేశానికి కొంతమేలు చేయగలనని, దేశానికి కొంతసేవ చేయగలన్న విశ్వాసమే తప్ప అధికారంలో ఉండాలన్న కోరిక మాత్రం తానింకా పదవిలో ఉండడానికి కారణం కాదని ప్రధాని స్పష్టీకరించారు. మనిషిని అని నీతివరుని జేసేగుణం అధికారంలోఉంది. "అధికారం నన్నెంతవరకుఅవినీతిపరుణ్ని చేసిందో మీరే నిర్ణయించాలి"— అని కూడా ప్రధాని అన్నారు.

"ఉత్తర ప్రదేశ్‌లోని కొన్ని ఉపఎన్నికలలోను రాజకోట ఉప ఎన్నికలలోను వచ్చిన ఫలితాలు కొన్ని ప్రతి పక్షాల కార్యకర్తలలో బ్రహ్మాండమైన ఉత్సాహం కలుగడానికి కారణమైనాయి. వారికి పూర్తిగా మైకం కిమ్మి పోయింది. ఆకారణంగా వారు తమ కళ్ళముందు ఏం జరుగుతున్నదో చూడలేక పోతు

(మిగతా 2వ పేజీలో)

నగరంలో మరి ఐదు టెలిఫోన్ ఎక్స్ఛేంజీల ఏర్పాటుకు పథకం

చార్మినార్, సైఫాబాద్‌లలో స్థలం సేకరణకు చర్యలు గైకొంటున్నట్టు అధికారి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 13

జంట నగరాలలో టెలిఫోను వినియోగదార్ల అవసరాలను తట్టుకోటానికి చార్మినార్, సైఫాబాద్, ముషీరాబాదు త్రిమల్ గిరి పంత్‌నగర్‌లలో క్రొత్త టెలిఫోన్ ఎక్స్ఛేంజీలను నెలకొల్పటానికి పథకాన్ని రూపొందించడం జరుగుతున్నది.

ప్రాంతీయ మేనేజర్ హైదరాబాదు ఫోన్లశాఖ శ్రీ జి.కె. రెడ్డి ఈ విషయాన్ని నేడిక్కడ తెలియజేశారు.

చార్మినార్, సైఫాబాదు ప్రాంతాలలో వీటి స్థాపనకుగాను తగిన స్థలాన్ని సేకరించే ప్రయత్నాలు కూడా బాగా సాగుతున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రస్తుతం నిజాంబ్రాబాదు, సైఫాబాదు, గౌలిగుడా లలోని మూడుఎక్స్ఛేంజీలలో ఇప్పుడు 9900 లైన్లు పనిచేస్తున్నాయి.

జంటనగరాల టెలిఫోన్ వాడకం దార్ల అవసరాలనుతీర్చటానికిరాబోయే రెండుదశాబ్దాల కాలంలోనూ ఈ లైన్ల సంఖ్య సుమారు 49,800 వరకూ పెరగగల దని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

టెలిఫోన్లకోసం పెరుగుతున్న ఈ అవసరాలదృష్ట్యా, ప్రస్తుతం ఉన్న ఎక్స్ఛేంజీలను విస్తృతం చెయ్యటానికైనా, క్రొత్త వాటిని స్థాపించటానికైనా ఇప్పటినుంచే పథకం సిద్ధం చేయాలని ఉంటుంది అని ప్రాంతీయ మేనేజరు తెలియపరచారు.

వర్తమాన ప్రణాళికాకాలం ముగిసేలోగా ప్రస్తుతం పనిచేస్తున్న ఎక్స్ఛేంజీలలోని లైన్లను రెట్టింపు చేయటానికి కూడా ఒక పథకం అప్పుడే సిద్ధమైందని కూడా శ్రీ రెడ్డి వెల్లడించారు.

వచ్చే నవంబరు నాటికల్లా నిజాంబ్రాబాదులోని ఎక్స్ఛేంజీలోని లైన్ల సంఖ్య ప్రస్తుతం ఉన్న 3,000 నుండి 4,000 వరకు పెంచుతారు. అదేవిధంగా సైఫాబాదు ఎక్స్ఛేంజీలలో ప్రస్తుతం ఉన్న 3,900 లైన్లను 5,000వరకు గౌలిగూడలోని 3,000 లైన్లను 5,000 మేరకు పెంచుతారు.

ప్రస్తుతంక్రొత్త కనెక్షనులకోసం దరఖాస్తులు పెట్టుకున్న వారందరికీ కనెక్షన్లు దొరకటంతోపాటు ఇకముందు ఎవరైనా క్రొత్త కనెక్షన్లను అడిగినంత మాత్రానే వాటిని పొందే వీలు కూడా ఉంటుంది.

నగరం బయటినుండీ, లోపలినుండీ వచ్చిపోయే ట్రంకుకాల్స్ రద్దు కూడా ఎక్కువగానే ఉంటున్నట్టు రెడ్డి గుర్తించారు. దీని దృష్ట్యా సికింద్రాబాదు నాగపూర్, సికింద్రాబాదు-విజయవాడ సికింద్రాబాద్ — కర్నూల్, సికింద్రాబాద్—వరంగల్, ఇంకా ఇతరమార్గాలకు అదనంగా కొన్ని తంతి సంబంధాలను ఏర్పాటు చేయటంకోసం కొన్ని పథకాలు సిద్ధంగా ఉన్నాయి.

అయితే ప్రస్తుత అత్యవసర పరిస్థితి

(మిగతా 5వ పేజీలో)

ఈ రోజు
గొప్ప రోజు!

గొప్ప గొప్ప ఆడవాళ్ళు
తగు భర్తలతో కలసి -
ఆధునిక ప్రేమికులు
జంట జంటలుగాను -
ఆడుతూ పాడుతూ
నవ్వుతూ నవ్విస్తూ -
సాగర్ & ప్యారడైజ్ థియేటర్లకు
వస్తున్నారు!! (చివరిపేజీ చూడండి)

ఇండియాకు ఆయుధ సహాయం ఆవశ్యకత

కెన్నడీ ప్రభుత్వానికి పూర్తిగానమ్మకంకుదిరినట్టు రక్షణమంత్రి మాక్నమారా ప్రకటన

వాషింగ్‌టన్, జూన్ 13 (రాయిటర్)

ఇంకా కొనసాగుతూనే ఉన్న చైనీస్ ఒత్తిడులను ఎదుర్కొనే నిమిత్తం భారత సేనలకు తగినంతగా సాధనసంపత్తిని సమకూర్చడం ఆవశ్యకమని అమెరికాకు నమ్మకం కుదిరినట్టు రక్షణ శాఖ మంత్రి రాబర్ట్ మాక్నమారా నేడిక్కడ ప్రకటించారు.

ఉన్నత స్థాయి భారత ప్రతినిధులతో అమెరికా సైనిక సహాయాన్ని కొనసాగించే విషయమై అవసర సామగ్రుల ప్రాధాన్యతలను పూర్తిగా అవగాహన చేసుకోవడానికై కెన్నెడీప్రభుత్వం సమగ్రంగా సమాలోచనలు జరుపుతున్నట్టు అమెరికన్ సెనేట్ విదేశ వ్యవహారాల ఉపసంఘానికి ఆయన నివేదించారు.

గత డిసెంబర్‌లో నాసాల్ సమావేశం సందర్భంగా ప్రెసిడెంట్ కెన్నెడీ, బ్రిటన్ ప్రధాని మాక్మిలన్ అంగీకారానికి అనుగుణంగా రికోట్ల డాలర్ల మేరకు అమెరికా ఇండియాకు ఆయుధాలను సరఫరా చేసిందనీ, బ్రిటన్, తదితర కామన్వెల్త్ దేశాలు దానికి సమానమైన మొత్తంమేరకు సహాయం అందజేస్తున్నాయనీ ఆయన వివరించారు.

ప్రెసిడెంట్ కెన్నెడీ విదేశ సహకార కార్యక్రమాన్ని సమర్థిస్తూ మాక్నమారా సెనేట్ ఉపసంఘానికి ఈ విషయాలు నివేదించారు.

ఈ వ్యక్తి విదేశ ద్రవ్య మారకము
నిలువచేయుటకు
తోడ్పడుచున్నాడు

ఈయన మీకు ఏనుగు మార్కు రిట్రెడింగ్ చేయు వ్యక్తిఆయన ఫుల్ సర్కిల్ పద్ధతిని టైరును రిట్రెడింగ్ చేయుచున్నాడు. ఆపని పూర్తి కాగానే, మీ టైరు, పరికొత్తదిగా కనబడును: ఒకటి, రెండు రూపాయలు, నాల్గు పునర్జన్మకైనా తగియుండును.

"ఫుల్ సర్కిల్" రిట్రెడింగ్
చేయుటలో సిద్ధహస్తులు

డెక్కన్ టైర్ రిట్రెడింగ్ కంపెనీ
పోస్టుబాక్సు నెం. 128
రాణిగంజ్—సికిందరాబాద్.
ఫోన్: 72677, 72733, 74196 & 859
టెలిగ్రాంస్: TYRETREADS.
బ్రాంచి: పుల్లి బౌలి-హైదరాబాద్.



శ్రేయోభిలాషులు వర్తకులారా!

మీరు మా సిగరెట్లను నిల్వ చేసి అమ్ముతారు. వాటి ప్రచారానికి దోహదం చేస్తారు. కొనుగోలుదారు, ఉత్పత్తిదారునికి మధ్య మీరు వారధి వంటివారు.

మనదేశంలో సిగరెట్ మార్కెట్టులో విదేశ గుత్తవ్యాపారులు కోట కట్టుకొని కూచొనడం సూటంగా, స్వదేశీ సిగరెట్ పరిశ్రమతో సహకరించడంలో మీరు కొన్ని కష్టాలను ఎదుర్కొనవలసి రావచ్చు. అయితే యీ కష్టాలు మిమ్ము నిరుత్సాహపరచకపోగా మిమ్ము మరింత ఉత్సాహవంతులను చేస్తాయి. స్వదేశీ మనస్తత్వముగల వ్యాపారులుగా ఎన్ని ఆటంకాలూ, ఆకర్షణలూ వున్నా, స్వదేశీ పరిశ్రమకు అండగా నిలుస్తారు. మీ చిత్త స్థైర్యము, అభిమానము, మీ కృషి, మీ విజయాలు — యివన్నీ ఈ స్వదేశీ పరిశ్రమకు పునాదులవంటివి.

ఈ పరిశ్రమ ఫలించి, ఉజ్వల భావి దిశగా పురోగమించడానికి మీ సహకారమే బాటవేస్తుంది.

స్వదేశీ సిగరెట్లనే అమ్మండి:
విదేశ మారకం
పొదుపు చేయండి!

గోల్డెన్ టుబాకో కంపెనీ ప్రయివేట్ లి., బొంబాయి-56.)
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT-42 TEL

Greens' Advtg.

పంచాంగం

శుక్రవారం

14-6-1963

శ్రీ శోభకృత్తు సం॥ జ్యేష్ఠ బహుళ సప్తమి పగలు 8-18 వరకు, శతభిషం ఉదయం 9-28 వరకు, వర్జ్యం పగలు 8-38 మొదలు 5-10 వరకు తిథి ద్వయం, సప్తమి, అష్టమి లు

వ్యాపారస్థులకు:—వెండి బంగారాలు ఒడుదుడుకుగా ఉండును. ప్రతి మాలు పెరుగుదల మానెలు తేజి, పొగాకు, కెనగలు తేజి.

రైతులకు:—చెట్లు నాటుటకు, పశువులు కొనుటకు, పశాలు, నీటి వనరులు ఏర్పాటు చేయుటకు మంచిది.

మంచిచెడ్డలు:—వ్రియాణాలకు, శుభకార్య నిర్ణయాలకు, విద్యాప్రయత్నాలకు, రచనలకు, పెట్టుబడులకు, భనిజములు, విద్యుచ్ఛక్తి పరికరాలుకొనుటకు, అమ్ముటకు, వ్యాపారవృద్ధికి, సంగీత సాహిత్యాలకు మంచిది.

అదృష్ట సంఖ్యలు:— 5—6—3

ఆంధ్రభూమి

శుక్రవారం జూన్ 14-63

అగ్రి నాయకత్వంలో రెండు వర్గాలా?

కమ్యూనిస్టులూ తక్కిన కాంగ్రెసేతరపక్షాల వర్గ తటుంచుదాము కాంగ్రెస్ సంస్థలో- ముఖ్యంగా చిత్తూరు కొమ్మల్లో-జరుగుతున్న పెనగులాటలను అర్థం చేసుకోవాలంటే, శ్రీ వి. కె కృష్ణమీనన్ నడుపుతున్న తంత్రం పట్టులో ఉదో గమనిస్తూండాలి. కిందటి వారంలో హఠాత్తుగా ఆయన కొత్త రంగుపులుకు వేశాడు. ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎన్నికలు జరుగుతూంటే ఆఖరి సమయంలో తామూ పోటీకి తలపడ్డాడు. పాలమ్ నియోజక వర్గం నుండి తామి నేమను దాఖలు చేసి చివరి నిముషంలో తన ప్రతర్థి ఉపసంహరించుకోనేట్టు చేసి పోటీ లేకుండా ఎన్నికైనాడు

స్థూలదృష్టికి ది మామూలు విషయంగా కనిపించవచ్చు; కాని కృష్ణ మీనన్ ఏది తలపెట్టినా, దాని వెనుక బోలెడంత దూరపు టంచనా ఉంటుంది ఇంతవరకూ ఆయనకు కాంగ్రెస్ పార్టీ యంత్రాంగంలో మూలవేళ్ళు ఎక్కడా లేవు నెహ్రూ అండదండల ఆధారంతో యింత వరకూ నెట్టుకు రావడం జరిగింది మంత్రి పదవి పోయాక, పార్టీలో స్థానం ఏర్పరచుకొని, ముఠా కూడగట్టడానికి తీవ్ర యత్నం చేస్తున్నాడాయన

కేరళలోగాని బొంబాయిలోగాని స్థానికంగా పార్టీ యంత్రాంగంలో చోటు చిక్క లేదు. బొంబాయి కాంగ్రెస్ కమిటీలో మీనన్ ముఠా కొంత ఉన్నా, దానిని శ్రీ ఎస్. కె పాటిల్ పేర్చుగా ఓడించి వేశాడు ఇప్పుడు ఢిల్లీ పార్టీ యంత్రాంగంలో పాదం మోపగలిగే అవకాశం కలిగింది. క్రమంగా ఎక్కువ చోటు చేసుకోగలిగే పద్ధు ఆయన కున్నది.

వర్గాలకూ, ముఠాలకూ నెహ్రూ అతీతుడై నప్పటికీ, అగ్ర నాయకత్వంలో నే రెండు ముఠాలున్నాయనేది అందరికీ తెలుసు. "సోషలిస్ట్ ఫోరమ్" అని ఒక గ్రూపు; దాని వెనుక కేడీ మాలవియా, కృష్ణమీనన్ ఇందిరా గాంధీ గుల్జారీలాల్ నందా, మొదలైన ప్రముఖులున్నారు నెహ్రూ లోలోపల సాగుతూ వారిపట్ల ఉంది. మీనన్‌కు ప్రస్తుతం మంత్రి పదవి లేకపోయినా పేటికీ నెహ్రూ అంతరంగికులలో ఒకరుగానే ఉన్నాడు అందువల్ల కాంగ్రెస్‌లోనే "వామపక్ష" అంటూ ఒకటి బలపడ్డ. తమ నాయకత్వం వహించడానికి కృష్ణమీనన్ తన యావచ్ఛక్తిని వినియోగిస్తున్నాడు ప్రమాదానికి ఆయనకు పోటీ లేదు. విజయానంద్ పట్నాయక్ కక్కసారిగా తారా జువలె లేచిరాడు కాని, పట్నాయక్ పలుకుబడి కేంద్ర నాయకులతో గ్రహణం పట్టిందే కేడీ మాలవియాగారు సిరాజుద్దీన్ దుమారంలో యిరుక్కన్నాడు చవాన్ కింకాఢిల్లీలో పట్టుదారక లేదు అందుచేత మీనన్‌కు మార్గం సుగమం అయింది.

మీనన్ వాణిని శక్తిగా గుణించి ప్రతిధ్వనించే పతిలు ఢిల్లీలో నే కాలు గున్నాయి కాని పార్టీలో ఎక్కడా అక్కడక్కడ ఆయనను సమర్థించేవాగున్నారు దక్షిణాదిన పద్రాసులో కామరాజ్ పాడా కేంద్రంలో గోవిందన్ నాయర్ - యిద్దరూ మీనన్ పక్షీయులు; శ్రీ సంజీవయ్య కూడా అంతర్యంలో మీనన్ సానుభూతి పరుడేనని విశ్వసిస్తారు. ఇక కాంగ్రెస్ పార్టీ శాఖ, బయటనైతే- కమ్యూనిస్టులు అన్ని ఘటాలలోనూ మీనన్‌ను సమర్థిస్తారు అందువల కాంగ్రెస్‌లోనే మీనన్ చుట్టూరా ఒక వర్గం గుమికూడి బలపడడానికి తీవ్రంగా కృషి చేస్తున్నది మీనన్‌గారు ఒక తరమైనా వృథా పోనివ్వడం లేదు అవకాశాలు లేకపోతే వాటిని బయాయించి ముందుకు సాగడానికి సంకల్పించారు.

ఆయన వర్గానికి పెద్దెయ్యి అయితే కేంద్ర ప్రభుత్వ విధానాలను మార్చడానికి నడుం బిగించడం తథ్యం. అంగ్లో-అమెరికన్ రాజ్యాలపై యింకా ధ్వజమెత్తి. బాళ్ళ పహాయం తీసుకోకూడదని పట్టుబడతారు మరొక మార్గం కనిపిస్తుంటే మాత్రం చెప్పరు. రైతాదులకు కనీసం ఎర్రకోటలని వాగ్దానం అంటూ కాసి దేనితో ఎదుర్కోవడం? అయుధాలు మొదలైన సాధన సంపత్తి ఎక్కడనుండి వస్తుంది?- అంటే సూటిగా సమాధానం చెప్పకుండా, అంగ్లో-అమెరికన్ సహాయాన్ని తీసుకుంటే కాశ్మీర్‌ను పోగొట్టుకోవలసి వస్తుందని బెదిరిస్తారు. అంతకాకా చంద్రమణం లాంటి వాదం

నెహ్రూ నాయకత్వాన్ని పోషలిజాన్ని బలపరచాలని అవి రెండూ తమ వల్లనే జరుగుతామని మీనన్ వర్గం ప్రచారం చేస్తుంది ప్రజా బాహుళ్యం సర్వదా నెహ్రూ నాయకత్వాన్నే బలపరుస్తున్నది; అందుకోసం మీనన్ ప్రత్యేకంగా కృషి చేయనక్కరలేదు పోతే- సోషలిజమ్ కావాలని అందరూ అంటున్నారు. అదే కాంగ్రెస్ పార్టీ మూల అదర్శం; కాని, నెహ్రూ నాయకత్వంలోనే ఏదిహేనేళ్ళ కృషి జరిగినా, సోషలిస్టు వ్యవస్థకు అంకురార్పణ జరగలేదు పరిగణ, పంపన్నులింకా పంపర్కులవుతున్నారు. పేదలు నిరుపేదలవుతున్నారు. ఎక్కడుంది కీలకం? కేంద్రంలో ఉన్నది. నెహ్రూ ఏర్పరచిన మంత్రి వర్గం; నెహ్రూ అమోదం లేకుండా ఏ విధానమూ, ఏ చట్టమూ అమలులోకి రాదు, రానేరదు. "ఇదదు నీ సంకల్పములేక-గడ్డి పోచయైనా"- అన్నట్లు, కారణకారణుడైన నెహ్రూ అనుమతి ముద్రలేక ఏ మొరార్జీ దేశాయ్ పన్నుల బడ్జెటు అమలులోకి వచ్చి ఉండేదా?- మీనన్ వర్గం వారి కోరికలూ, కోరికలూ, బెదిరింపులూ ఏవీ పరీక్షకు నిలవవు నిరాదరణ అడగా పెట్టుకుని, స్వీయ ప్రాబల్యాల కోసం జరిగే పర్యత్నమది.

పజాస్వామిక వ్యవస్థను ఇండియా ఎన్ డూ విడనాడదు పెరిడెంటు రాధాకృష్ణన్ మొన్న అమెరికాలో పర్యటం చేసారు "తటస్థ విధానం" అంటే వ్యక్తి స్వాతంత్ర్యాలను పరిహరించే నిరంకుశ విధానాన్ని అలంబించడమని అర్థం కాదని నొక్కి చెప్పారు ఐతే పాలక వర్గం ప్రజాస్వామ్యపు పరిధులోనే పేపి చేయదలుచుకుంటే, "అభివృద్ధి నిరోధకులూ - అభివృద్ధి కాముకులూ" అనే రెండు వర్గాలుగా పాలకవర్గపు చీలిపోయే ప్రమాదం ఎందుకొచ్చింది? అందులో ఎవరో ఒకరు ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకిస్తున్నారనే ఉండాలి. లేకపోతే చీలికలు రావు. అందులో ప్రజాస్వామ్య వ్యతిరేక వర్గం ఏది? స్పష్టంగా బెట్టడడం అవసరం అలా స్పష్టం చేయకుండా తమ వాదాలకు వేరే రంగులు పూసి ప్రజలను అయోమయంలో పెట్టడం సమర్థనీయం కాదు ఎవరి జాబితాలో వారు జలకు తెలియడం అవసరం

అంతర్జాతీయ మార్కెటులో జర్మన్ పరమాణుపరిశ్రమల పోటీ

బాన్ జూన్ 18

జర్మన్ పరమాణు పరిశోధనలు అంతర్జాతీయ స్థాయిలో నిలబడి వుండటానికి పరమాణు పరిశ్రమలు అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీ చేయటానికి, జర్మన్ పరమాణుశక్తి కమిషన్ వారు ఒక ప్రణాళికను అందజేశారు. ఈ ప్రణాళికను జయప్రదం చేయటానికి 800 కోట్ల జర్మన్ మార్కులు వ్యయమౌతుంది. శాంతి శాంతి సాధనకు, మానవ కళ్యాణానికి పరమాణు శక్తిని వినియోగించే విషయంలో ప్రభుత్వానికి సలహాలిచ్చే కమిషన్ వారు, దేశంలో అధిక విద్యుచ్ఛక్తి ఉత్పత్తికై భారీయెత్తు పరమాణుశక్తి రియాక్టర్లను నిర్మించేందుకు ప్రణాళికను రూపొందించి సిఫార్సు చేశారు.

సుమారు ఇరవై లక్షల మంది ఈ ప్రదర్శనను సందర్శించడానికి విచ్చేశారు. మనుష్యులు నడవకుండానే ఒక చోటనుండి మరొకచోటకు వెళ్ళగల నూటయాభై మీటర్లు పొడవుగల కదిలే శాలిబాట ఈ ప్రదర్శన విశేషాలలో ఒకటి. ఐదులక్షల కొంతైనా వేల చదరపు మీటర్ల వైశాల్యంగల ప్రదర్శనస్థలాన్ని సందర్శించటానికి, ఈ కదిలే బాటను గంటకు ఎనిమిదివేల మంది ప్రేక్షకులు ఉపయోగిస్తున్నారు.

భారత పరిశ్రమలమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఈ ప్రదర్శనను స్వయంగా తిలకించారు. పౌర రక్షణలో నాణ్యత గల మంచినీటి పంపులు, ధర తక్కువలో విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసే చిన్న చిన్న టర్బన్ జనరేటర్లు మొదలగు యంత్రాలెన్నో ఈ ప్రదర్శనలో ప్రదర్శించ బడ్డాయి.

అత్యుత్తమ నిర్మాణ రచనకుగాను, ప్రసిద్ధ వాస్తుశాస్త్రజ్ఞుడు వాల్టర్ గ్రోపియస్ కు పందొమ్మిదివందల అరవై మూడు రెనాల్డు మెమోరియల్ బహుమతిని వ్యాయమూర్తులు ప్రసాదించారు. ఈ బహుమతి విలువ సుమారు అరవైవేల రూపాయలు. ఆయన నిర్మించిన ముక్కోణాకారంలో వున్న అల్యూమినియం శాల ప్రదర్శనలోని బదునందల డెత్పై ఉత్తమశాలలలో అత్యుత్తమమైనదిగా నిర్ణయించబడింది.

హనోవర్ పారిశ్రామిక సంత

హనోవర్, జూన్ 18

పదిరోజులుగా హనోవర్‌లో పదిహేడవ పారిశ్రామిక ప్రదర్శన జరుగుతున్నది. ఇరవై పడు దేశాలనుండి పదిహేడువందల పడు ప్రదర్శకులు ఈప్రదర్శనలో పాల్గొంటున్నారు. పారిశ్రామికంగా తాము సాధించిన అత్యుత్తమ విజయాన్ని ఈ ప్రదర్శనలో ప్రదర్శించుతున్నారు. ఈ ప్రదర్శనను పరిశీలించటానికి, తమ తమ దేశాభివృద్ధికి తోడ్పడే యంత్రాలను కొనుగోలు చేయటానికి మారుదేశాలవారు తమ తమ రాయబారులను, వర్తక వ్యాపారులను, శాస్త్రవేత్తలను. సాంకేతిక నిపుణులను ఈ ప్రదర్శనను తిలకించటానికి పంపించారు దినదినాభివృద్ధి చెందుతున్న ఈ నవనాగరికతా ప్రపంచానికి కావలసిన ఉత్తమ స్థాయి యంత్రాలు ఆధునిక పరికరాలు విద్యుత్ సాధనాలు ఈ ప్రదర్శనలో కొత్త రీతుల్లో సృష్టించాయి. ఇంత పెద్ద పారిశ్రామిక ప్రదర్శనను ఇంత వరకూ ఐరోపా ఖండం తిలకించలేదు.

వినాయకుడి వీణ

శ్రీ కృష్ణుడు మీసాలుండేవా లేవా అని వెనుక ఒకప్పుడు ఆంధ్ర దేశంలో పండిత ప్రకాండులు సాహిత్య పత్రికలను ఆయుధాలుగా చేసుకుని మహా రుద్ధ్ధ చేశారు. చివరకు మీసాలు గెలిచాయో లేదో తెలియదు కాని, తర్జనభర్జనలు మాత్రం రసవత్తరంగా ఉండేవి. యుద్ధాన్ని తిలకించే వారికి ఒక కాలక్షేపంగా ఉండేది. అది నిజంగా చాలా పెద్ద సమస్య అనుకునే వాళ్ళం. కృష్ణపరమాత్మ మీసాలసంగతి తేలకపోగానే భారతదేశానికి స్వాతంత్ర్యం రాదేమోనని భయపడే వాళ్ళం; ఆ కాలం అలాంటిది; రోజులలాంటివి; అందరికీ తోలెడంత తీరిక; కావాల్సినంత విశ్రాంతి. ఇన్నివన్నులు, లేవు, యిన్ని పత్రికలు లేవు, రేడియో సిలోన్ వివిధ భారతి కార్యక్రమాలసలే లేవు. ఆఖరికి చక్కెర కొరత కూడా లేదు. అంచేత కాలక్షేపం ఎలాగ? "ఉద్యోగ విజయాల" నాటకం తెల్లవార్లూ ఆడితే చూచివచ్చి ప్రొద్దున్నే కాఫీతాగాక వండితులకు అనుమానం వేసివుండాలి—యదునందనుడికి మీసాలు ఎందుకులేవా అని ఆలోచించి అసంగతి తెలిస్తేనైనా కొంత పొద్దు పోతుందేమోనని రంగంలోకి దిగారు.

* * *

ఇంగ్లీషు అధికారభాషగా ఉండాలా వద్దా?— అనే సమస్యపైన నేడు రేగుతున్న దుమారాలు, ఉద్రేకాలు చూస్తూంటే కృష్ణుడి మీసాలయుద్ధం జ్ఞాపకం వస్తుంది ని జానికి రెండింటికీ సామ్యం లేదు; కృష్ణుడికి మీసాలున్నా లేకపోయినా మనకు ఒరిగేదీ తరిగేదీ ఏదీలేదు ఇంగ్లీషు అధికారభాషగా ఉండాలా వద్దా అనేది నీరియస్ విషయం ఐనా భవదీయుడికి రెండూఒక్కటేగా కనబడుతున్నాయి, రెండూ ఒకరకంగా నిరర్థక తర్కాలు. ఇంగ్లీషును మెడపట్టి గెంటినా ఉప్పట్లో పోదు; మనం దాన్ని వదిలెయ్యలేము. దానివాడకాన్నిహఠాత్తుగా మానేస్తే దానికిజరిగే నష్టం లేదుగాని మనకేయిబ్బంది. హిందీవాదులు ఎంతగా కోపం తెచ్చుకున్నా, ధక్షిణాదివారికి ఇంగ్లీషుతప్ప హిందీరాదు. పాంకేతిక, వైజ్ఞానిక శాస్త్రాలను హిందీద్వారా నేర్పడం వ్రస్తుతానికి అసాధ్యం అనవసరమైన ఉద్రేకాలు కెళ్ళకుండా దేశభక్తి తలచుకొని, ఇంగ్లీషును తొలగిస్తేమనకే నష్టం. ఆ సంగతి గ్రహించకుండా యీ కొట్లాటలన్నీ దేనికి? అత్యవసరంగాచేయవలసిన పనులు బోలెడన్ని ఉండగా— యీ సమస్యమీద యింత సమయం వృథా చేసుకోవడం దేనికి?

అదే మన జాతీయ దౌర్బల్యం ముఖ్యమైన తక్షణ సమస్యలను విస్మరించి ముందెవుడో చూసుకోవలసిన సమస్యలను యిప్పుడే తేల్చివేయాలని నడుం బిగిస్తాము.

* * *

మొన్న మద్రాసులో ప్రధాని నెహ్రూ ఘాటుగా మాటాడారు. ఆ చంద్రశేఖరార్కం ఇంగ్లీషే అధికార భాషగా ఉండాలని పట్టుబట్టడం సహించరానంత వికృత మనస్తత్వం అన్నారు. డి.ఎమ్.కె. స్వతంత్ర పార్టీలను కెడా మడా తిట్టారు. శాశ్వతంగా ఇంగ్లీషు ఉండాలని ఎవరూ అనలేదు. హిందీ తప్ప ఇంగ్లీషు వాడరాదన్న నిషేధం కూడదని మాత్రమే వాదించారు బలవంతంగా హిందీని దాపిణాత్యుల నెత్తిమీద రుద్దవద్దని హెచ్చరించారు. అందులో తప్పేముంది? అంతకటుపుగా ప్రధాని చెప్పారా? మాటాడం అనవసరం. మనకు ఆత్మగౌరవం అనేది ఉండక్కరలేదా!— ఎన్నాళ్లు ఇంగ్లీషును పట్టుకుని హ్రీకులాడతాము?—అని హేళన చేశారు. అంత హేళన తగదు. ఆత్మగౌరవం అనేదానికి అంతెక్కడ? దానిని సాగదీస్తే, మాతృభాష తప్ప మరేది ఉపయోగించినా ఆత్మగౌరవానికి భంగమనే అనుకోవాలి. తమిళం మాతృభాషగా కలవారికి, తెలుగు మాతృభాష తెలుగు అయిన వారికి—తమిళం, తెలుగూ తప్ప మరేది వాడినా గౌరవ లోపమే అని ఎందుకనుకోరాదు? మాతృభాష కానప్పుడు అది ఇంగ్లీషైనా ఒకటే హిందీ అయినా ఒకటే. అంచేత పోయిన గౌరవం ఎలాగూ పోయింది; అంచేత అలవాటైన ఇంగ్లీషును వదలుకొని అలవాటులేని హిందీ తీర్థం కొత్తగా పుచ్చుకోవడం దేనికని దక్షిణరాష్ట్రాలవాళ్ళు ప్రశ్నిస్తున్నారు. దానికి వారి దైన జవాబు చెప్పి నప్పు చెప్పడానికి ప్రయత్నించడం మంచిదిగాని మీకు ఆత్మగౌరవంలేదా?" అని హేళన చేయడం అనవసరం

* * *

ఇంగ్లీషు ఉపయోగించినంత మాత్రాన మన గౌరవం పోతే అలాంటి అర్థకమైన గౌరవాన్ని నిలబెట్టుకోవడం చాలా కష్టం. తుమ్మితే ఊడిపోయే ముక్కులాంటిదది. ఆ లెక్కన ఇంగ్లీషుహంగరికరా, పాశ్చాత్యహంగరికతలనుండి సంగ్రహించినవన్నీ ఏది అవతల పారెయ్యాలి మనదేశం ఎలాగూ మానసికంగా సంధొమ్మిదో శతాబ్దంలోనే ఉంది. పాలకవర్గం యింకొంచెం శ్రమపడితే, సరాసరి పదిహేడో శతాబ్దంలోకి దేశాన్ని నెట్టడం ఏమంత కష్టంకాదు. కాంగ్రెస్ పాలక వర్గం ఫ్యూడల్ ముఠాదారీ తత్వాన్ని ఆచరణలో ఎలాగూ ప్రదర్శిస్తూనే ఉంది ప్రజాస్వామ్యం, వయోజన వోటింగూ అనే కోటూ చొక్కా తీసేస్తే మిగిలేది అనాచ్ఛాదితమైన ఫ్యూడల్ పరిపాలనే కదా!

మనకు ఆత్మగౌరవం లేదా అనే ప్రశ్న ప్రధాని నెహ్రూ వేయవలసిందికాదు. ఏ సేన్ గోవిందదాస్‌వంటి హిందీ ప్రియులో వేయవలసింది. సంకుచితత్వం కూడదనీ, అంతర్జాతీయ దృష్టి అలవరచుకోవాలనీ, ఇది పరమాణు యుగమనీ, మనదేశం యిరవైయో శతాబ్దంలోకి రావలసి ఉందనీ పదేపదే ప్రధాని నెహ్రూ హెచ్చరిస్తూంటారు. ఇంగ్లీషు ద్వేషం. హిందీ దురహంకారం అవి ఆధునిక అంతర్జాతీయ దృష్టికి చిహ్నాలా?

* * *

రాజ్యాంగాన్ని మార్చడం సాధ్యం కాదన్నారు ప్రధాని; పన్నెండేళ్లలో యిప్పటికి పధహారుసార్లు మార్చారు. ఇంకొక్కసారి మార్చడానికి ఉన్నయి బ్బందులేమిటి? రాజకీయాలలో తిరుగులేని శాశ్వతవ్యవస్థ అంటూ ఏదీ ఉండదు. అవసరాన్ని బట్టి అన్నీ మారుతూ ఉంటాయి. అంచేత, రాజ్యాంగాన్ని మార్చడం అసంభవం కనుక హిందీని శిరసా వహించాలని పట్టుబట్టడం అసంధర్భం. అదే విధంగా శాశ్వతంగా ఇంగ్లీషు ఉండిపోతుందేమోనని హిందీ వాదులు భయ

(మిగతా 8వ కాలంలో)

నివురా చవృధ్వి

దక్షిణ వియత్నాం దేశంలోని సైగాన్ నగర వీధులలో బౌద్ధభిక్షువు ఒకరు జాహాటంగా నిప్పంటించుకుని ఆత్మాహుతి అయిపోవడంతో నిన్నవన్నెవరికైనా గుండె నీరైపోక తప్పదు. చావును ఎలాంటి పరిస్థితులలోనైనా తప్పించుకుని పదికాలాలపాటు బలుపాటు తినైనా బ్రతకవచ్చని పలు పాట్లుపడే మనిషి ఏదోఒక ఆదర్శానికి కట్టుపడి అతిసులభంగా బలవంతాన ప్రాణాలు విడవడమంటే అది సామాన్యమైన విషయం కాదు.

అయితే కొందరికిది మూర్ఖత్వంక్రింద అనిపిస్తుంది. మతంలేదు, గితం లేదు. దేవుడు, దెయ్యాలు అంతకంటేలేవు. అని ఘాటుగా అనేవారూ, మతంఅంటే పెద్ద నమ్మకమున్నవారూభగవంతునిమీద ఎనలేనిభక్తిగలవారూమూర్ఖులక్రింద లెక్కకు వస్తారు. నమ్మకంకాని, అవనమ్మకంగాని ఘాటుగా ఉన్నప్పుడు ఒక్కరికొకరు మూర్ఖులుగానే జమ అవుతూ ఉంటారు. అది సహజం. అయితే ఈ భావనను అధిగమించడం అనేది జరిగినప్పుడు ఎలాంటి గొడవలూరావు. అది లేకనే ఇప్పటికే ఇన్ని రకాల గలాభాలు ఉద్రేకపూరితమైన చర్యలు జరుగుతూ ఉన్నాయి.

మతంమీద నమ్మకం ఉండటం, లేకపోవడం అనేది ఒక సమస్య అయితే, ఆ మతంమీద నమ్మకం ఉన్నవారుకూడా ఏ మతం మంచిదీ అన్నదానిమీద వాదోపవాదాలు, ఘర్షణలూ పరిశీలించుకోవడం. ఇది అనాదిగా వస్తూ ఉన్న తతంగమేకదా అనిపించవచ్చు. మరినేటి ప్రత్యేకత ఏమిటి? హేతువాదానికి, సర్వమానవసౌభ్రాతృత్వానికి గట్టిగా పునాది పడడానికిపలు ప్రయత్నాలుజరుగుతున్న నేటివైజ్ఞానిక యుగంలో కూడా ఈమత సంబంధమైన హృదయ విదారక సంఘటనలు జరుగుతూ ఉన్నాయంటే కారణం ఏమిటి?

కేవలం మేధస్సునుపెంచి దానికి సంబంధించిన విజ్ఞానాన్నే ప్రోవు చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాం కాని, దానికి అనుగుణ మన హృదయాన్ని విశాలపరచుకోలేక పోతున్నాం. ఈ రెంటికే పొంతన లేక పోవడం వల్లనే ప్రపంచంలో ఇన్ని రకాల కల్లోలాలు ఎప్పటికప్పుడు ఏర్పడుతూ వున్నాయి.

రాజకీయ సిద్ధాంత విభేదాలూ హింసాకాండకే దారి తీస్తాయి; మత సంబంధమైన విభేదాలూ హింసాకాండకే దారితీస్తాయి. శరీరపు తెలుపు నలుపుల భేదాలూ అందుకే దారి తీస్తాయి.

పోనీ రాజకీయాలు మరో భౌతికమైన విభేదాలు త్వరగా మనిషిని ఉద్రేక పరుస్తాయి అంటే కొంత అర్థం చేసుకోగలం. మనసును నిర్మలంగా ఉంచుకోవడానికి, మనిషికి ఆత్మజ్ఞానాన్ని సంపాదించుకోవడానికి తోడ్పడే ఈ మతాలను కూడా మనిషిని దుర్బలతకు ప్రేరేపించే విధంగా, దిగజార్చుకుంటున్నాం అంటే, ఇక మతాలు ఉండి ప్రయోజనం ఏమిటి? మనిషిమనుగడకే గొడ్డలిపెట్టులయే స్థితికి మతాలను దిగజార్చుకుంటున్నామంటే ఇక వాటికి స్వస్తి చెప్పడం ఎంతైనా సముచితం.

"వియా"—"సున్నీ" వర్గాల మధ్య తగవులాటలు; ప్రొటెస్టంట్, కాథలిక్ లమధ్య గొడవలు. శైవులు, వైష్ణవుల మధ్య పొరపొచ్చులు. శాఖలమధ్య కాకుండ హిందువులు ముస్లిములు మధ్య విభేదాలైతే క్రిస్టియన్‌లు బౌద్ధులమధ్య కొట్లాటలు మామూలు మనుషులూ మనుషులూ మధ్య ఈ విధమైన తగాదాలు తప్పడం లేదనుకుంటే, ప్రభుత్వాలు కూడా జాహాటంగా మత పరమైన పక్షపాతాలు ఇంకా చూపుతూ ఉండడం శోచనీయం.

ఏ ప్రభుత్వమైనా కొన్ని ప్రాథమికమైన సూత్రాలకు కట్టుబడి ఉండడం ఎంతైనా అవసరం. అందులోఒకటి మత వివక్షతను పాటించకుండాఉండడం. అలాకాకుండా దక్షిణ వియత్నామ్ ప్రభుత్వం ఈ వివక్షతను పాటించడం వల్లనే ఒక బౌద్ధ భిక్షువు నిండు ప్రాణాలను నడివీధిలో కోల్పోవడం జరిగింది. ఇవన్నీ ఆధునిక నాగరికత ఎదుర్కొంటున్న సవాలులు.—(రమాదేవి)

బృహస్పతి గ్రహాన్ని గురించినసమాచారం

మాస్కో, జూన్ 18

సూర్య కుటుంబంలో కల్లా బృహస్పతి పెద్ద గ్రహం. భూమితో పోలిస్తే అది బ్రహ్మాండమైనది. చాలా దూరంలో వుండటం చేత మనకది చిన్నదిగా కనిపిస్తుంది. భూమికి సూర్యుడున్నదూరం కంటే బృహస్పతి అయిదు రెట్లు ఎక్కువ దూరంలో వుంది. సోవియట్ యూనియన్‌లోని పుల్‌కోవో ఖగోళ పరిశోధనాలయంలోని వారు ఈ గ్రహాన్ని గురించి పరిశోధనలు జరుపుతున్నారు. రోదసీలోని వాతావరణం ఎంత బాగా లేకపోయినా సరే రాత్రింబగళ్ళుదానిని రేడియో కిరణాల ద్వారా పరిశీలనం చేసే అతిశక్తి వంతమైన రేడియో టెలిస్కోపు ద్వారా వారా గ్రహాన్ని పరిశీలిస్తున్నారు.

ఇంతవరకు వారు తెలుసుకున్న సమాచారం ఇది: భూమిచుట్టూ వున్నట్టుగానే బృహస్పతి చుట్టూ కూడా రేడియో తరంగ ప్రసారమండలాలు న్నాయి. అవి భూమిచుటూ వున్నవాటి కంటె చాలా శక్తివంతమైనది. ఆ రేడియో ప్రసారమండలాలు ఎన్ని సెంటీమీటర్ల కాండులో రేడియో తరంగాలను ప్రసారం చేస్తున్నాయో తెలుసుకోదానికి ప్రయత్నిస్తున్నారు. ఇదివరలో భావించినట్లుగా ఆ మండలాలు చిన్న చిన్న తరంగాలమగాక, ఇంకా పొడుగాటి రేడియో తరంగాలనే ప్రసారం చేస్తున్నట్టు తెలిసింది.

అయితే ఈ సంగతి తెలిసినందువల్ల వచ్చేలాభం ఏమిటి? బృహస్పతి నుంచి వస్తున్న రేడియో తరంగాలను పొడవుకు, వాటి సాంద్రతకు వున్న సంబంధ మేమిటో తెలిస్తే, అగ్రహంలో వాటినివంపే మూలశక్తి ఏమిటి? అక్కడున్న ఎలెక్ట్రాన్‌ల సాంద్రత ఎంత? అయస్కాంత రంగపు స్వభావం ఏమిటి? ప్రాథమిక అణువుకున్న శక్తి ఏమిటి? మొదలైన వెన్నో తెలుసుకోవచ్చు.

సోవియట్ శాస్త్రజ్ఞులు తెలుసుకున్న మరో సమాచారం ఏమిటంటే, బృహస్పతిలో మనకి కనిపించే భాగంలోని ఉష్ణోగ్రత "0" డిగ్రీలకంటె 100 డిగ్రీలు తక్కువగానే వుందని.

కుక్కుని సమాచారం

సోవియట్ శాస్త్రజ్ఞులు తెలుసుకున్న దాన్ని బట్టి శుక్రుడు, బృహస్పతి కంటే కూడా గాఢమైన గ్రహం. అది ఎప్పుడూ దట్టమైన మేఘాలతో కప్పబడి వుంటుంది. దాని ఉపరిభాగంలో ఉష్ణోగ్రత 100 డిగ్రీలు వుంటుంది.

సూర్య కుటుంబానికి చెందిన నక్షత్ర వీధిని గురించి కూడా పుల్‌కోవోలోని శాస్త్రజ్ఞులు పరిశోధనలు జరుపుతున్నారు. ఈ నక్షత్ర వీధిలో అత్యంత ముఖ్యమైన భాగాలలోని రేడియో తరంగాల మూలాధారాల కున్న దూరాన్ని వారు కొలవ గలిగారు. అంతేకాక, ఇదివరలో భావించినట్లు నక్షత్ర వీధిలోని ముఖ్య భాగాలు వేడిని ఉత్పత్తి చేయడం లేదని కూడా తెలుసుకున్నారు. దాని ఆ ప్రాంతాల అయస్కాంత రంగాల నుండి కాస్మిక్ కిరణాలు వెలువడుతూ వుండవచ్చు.

ఈ రెండు గ్రహాలను గురించి ఇంకా ఎక్కువ సమాచారం తెలుసుకోదానికి సోవియట్ శాస్త్రజ్ఞులు కృషి సల్పుతున్నారు.

"నెహ్రూ విదేశాంగ విధానం అత్యంత లోపభూయిష్టం"

డాక్టర్ లోహియా నిశిత విమర్శ

ఇండోర్, జూన్ 18 (పి.టి.ఐ.)

ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని సోషలిస్టు పార్టీ నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా నిన్న ఇక్కడ తీవ్రంగా విమర్శించారు.

ఇండోర్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన సన్మాన సభలో ప్రసంగిస్తూ, ఇండోనీషియా స్వాతంత్ర్య పోరాటాన్ని సమర్థించడమే మేట్టి భారత విదేశాంగ విధానంలో ప్రశంసనీయమైనదనిడాక్టర్ లోహియా అన్నారు.

ఈ చర్యవల్ల ఇక్కడ నెలకొన్న స్నేహ సహృద్భావాలు కూడా తరువాత అనుసరించిన లోప భూయిష్ట విదేశాంగ విధానంవల్ల చెడిపోయాయని ఆయన అన్నారు. "ప్రధాని నెహ్రూ ముఖం చూడడానికికూడా సుకర్నోకు నేడు ఇష్టం ఉండకపోవచ్చు అని డాక్టర్ లోహియా అన్నారు.

జాతి వివక్షతా వ్యతిరేకపోరాటంలో రంగు జాతుల వారిని ఇండియా సమర్థించనందున ఆసియా, ఆఫ్రికా రాజ్యాంగాలలో నైనాకే ఎక్కువ పలుకుబడి ఉన్నదని ఆయన అన్నారు.

భారత విదేశాంగ విధానం ఆటు స్వతంత్రమైనదికానీ ఇటు తటస్థమైనది కానీ కాదని ఆయన అన్నారు. సమితిలో కమ్యూనిస్ట్ చైనా సభ్యత్వానికి కృషి చేసి భారత ప్రభుత్వం తప్పిదం చేసినదనీ, దానికి బదులు కమ్యూనిస్ట్ చైనా ఫార్మోజాలు రెంటినీ గుర్తించి ఉండవలసినదని ఆయన అన్నారు.

ఉక్కు ఉత్పత్తిలో చైనాకంటె ఇండియా వెనుకబడి ఉన్నదని ఆయన అన్నారు. పదమూడేళ్ళ క్రితం పదకొండు లక్షల టన్నులు ఉక్కు భారత దేశంలో ఉత్పత్తి అవుతూ ఉండగా చైనాలో పదిలక్షల టన్నులే అయేదని ఆయన వివరించారు.

భారత-పాకిస్తాన్ సమాఖ్య

భారత, పాకిస్తాన్‌ల సమాఖ్య ఏర్పాటు కావాలని ఆయన సూచించారు.

విదేశవ్యవహారాలు, రక్షణ, రవాణా వంటి శాఖలను ఫెడరల్ ప్రభుత్వ నిర్వహణలో ఉంచాలనీ ఆయనసూచించారు. అయితే ఇదే పనుయంలో, కరెన్సీవంటి శాఖలను మాత్రం ఫెడరల్ ప్రభుత్వానికి అప్పగించడానికి వ్యతిరేకత చూపారు. కాశ్మీర్ సమస్య పరిష్కారానికి తామ ఏదైనా సూచించేముందు మొదటగా ఇటువంటి సమాఖ్య ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.

రక్షణ పర్యటనలో ఆఫీసర్ల ఉద్యోగాలకు వేరుగా అభ్యర్థులను ఎంపిక చేసుకోవుంటా తక్కువ హోదాలలోని వారికి ప్రమోషన్ ఇవ

వెనిజులాలో కమ్యూనిస్టుల అరెస్టుకు ఉత్తర్వు

హత్యా ప్రయత్నం కారణంగానే చర్యగైకొన్నట్టు అధ్యక్షుని ప్రకటన

కారికాస్, జూన్ 13 (ఎ. పి.)

విప్లవకారులు తనను హత్యచేయ జానికి యత్నించినందువల్ల దేశంలోని కమ్యూనిస్టులను యావన్మందినీ అరెస్టు చేయవలసినదని ఉత్తర్వు జారీ చేసినట్టు వెనిజులా అధ్యక్షుడు రోములో బెటాన్‌కోర్టి గత రాత్రి తెలిపారు.

కారికాస్‌కు ఆగ్నేయ దిశలో 275 మైళ్ళ దూరాన గల సియుడాడ్ బోలివర్ వద్ద ఆర్బిలిపస్ భవనానికి నిన్న ప్రారంభోత్సవం జరపవలసిన ఉన్న సమయంలో విప్లవకారులు అక్కడ టైమ్ బాంబు పెట్టారని గత రాత్రి టెలివిజన్‌లో ప్రసంగిస్తూ ఆయన అన్నారు.

ఇద్దరు విప్లవకారులను పోలీసులు పట్టుకున్నారు. మరొక వ్యక్తి తప్పించుకున్నాడు. అత్యధిక శక్తిగల మరొక బాంబును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

రాతి ఉప్పుపొరల్లో పరమాణు తుక్కు

హనోవర్, జూన్, 13. [యు. పి. యస్.]

పరిమాణు తుక్కు భూగర్భంలోకి రాతి ఉప్పు పొరల్లో పాతేయటం శ్రేయమని భూగర్భశాస్త్రజ్ఞులు వెల్లడించారు. దీనిని ఇతరశాస్త్రి పడవేయటం వలన దానివలన వెలువడే రేడియోధార్మిక శక్తి వలన కీడే జరుగుతుంది. గాజుబ్బీ, దానిని పాతవేయటానికి తగు స్థానాన్ని నిర్ణయించటానికి ఈ మధ్య శాస్త్రవేత్తలు పరిశోధనలు జరిపారు. ఈ ఉప్పు రాతి ఉప్పు పొరల్లో వుండటం వలన జీవ జగతికి ఎటువంటి హాని సంభవించదు జర్మన్ భూగర్భంలో దీనికి అనువైన సుమారు రెండు వందలు రాతి ఉప్పు నిధులున్నాయి.

కుర్దిష్ తెగకు నాసర్ బెన్ బెల్లాల మద్దతు

జనరల్ తెలాబాని ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 13 (యు.ఎన్.ఐ.)

కుర్దిష్ సమస్యను బాగా అర్థం చేసుకుని ఆ తెగ పోరాటాన్ని అల్జీరియా ప్రధాని బెన్ బెల్లా ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ ఉభయులూ బలపరచారని కుర్దిష్ జనరల్ జలాల్ తెలాబాని అన్నట్టు టాస్ వార్తా సంస్థ ద్వారా తెలుస్తున్నది.

కుర్దిష్ సమస్యపట్ల నాసర్ బెన్ బెల్లాల వైఖరి తెలుసుకోవడానికే తాను కైరో, అల్జీర్స్ సంచరించానని ఆయన అన్నారు.

మంత్రుల పరాటన

సవరించిన పర్యటన కార్యక్రమం ప్రకారం పరిశ్రమల శాఖామంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరస్యయ్య జూన్ 15, 16వ తేదీలలో గోదావరి ప్రకటించిన కార్యక్రమాలలో పాల్గొని. జూన్ 17వ తేదీ ఉదయం 8గంటలకు కాకినాడనుంచి అన్నవరంకు బయలుదేరుతారు. అక్కడ నుంచి రాతిమండి పెళ్ళికర్మాగార పనివారల సమావేశంలో ప్రసంగిస్తారు. జూన్ 18వ తేదీన ఉదయం 8–30గంటలకు రాజధానికి తిరిగివస్తారు.

* * *

ఆరోగ్య, వైద్యశాఖల మంత్రి శ్రీ ఎస్.ఆర్.వై. శివరామప్రసాద్ జూన్ 18వ తేదీ సాయంత్రం 8గంటలకు హైదరాబాదు నుంచి గుంటూరుకు బయలుదేరుతారు. కారంచేడు, విజయవాడ, చెల్లపల్లి మచిలీపట్నంలలో పర్యటించి జూన్ 18వ తేదీ ఉదయం 9గంటలకు రాజధానికి చేరుకుంటారు.

* * *

కేంద్ర రేడియో సమాచారశాఖల మంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డి జూడేబల్లి గూడెం, విజయవాడ, కడపలలో పర్యటించి జూన్ 18 వ తేదీన నెల్లూరు వెళ్తారు. అదేరోజున కొత్త ఢిల్లీకి బయలుదేరుతారు.

రాజస్థాన్, గుజరాత్ ఎడారి ప్రాంతాల సమస్యలపరిశీలనకు కమిటీ నియామకం

శ్రీనగర్, జూన్ 18 (పి. టి. ఐ)

ఇక్కడ రెండు దినాల నుండి జరుగుతున్న కేంద్ర అరణ్యశాఖ బోర్డు సమావేశం నిన్నటిదినం పూర్తి అయింది రాజస్థాన్ లోని ఎడారి ప్రదేశములు, గుజరాత్ ఛాంబల్ లోయ ప్రాంతములకు సంబంధించిన ప్రధాన విషయములు పరిశీలించటానికి ఒక ఉప సంఘం నియమించారు. ఈ సంఘానికి గుజరాత్ రాష్ట్ర అరణ్యశాఖ మంత్రి శ్రీ యు. ఎస్. ఫ్రరీల్ అధ్యక్షులు.

దేశంలోని భూమిలో దాదాపు 1.7 లక్షలు చదరపు మైళ్ళు ఎడారుల క్రింద 60 లక్షలు ఎకరములు లోయల క్రింద వుంది

సముద్ర మట్టానికి 18,000 వేల అడుగుల ఎత్తును మించిన కాశ్మీర్ ప్రాంతములో అరణ్యములు పెంచటానికి ప్రజలకు లాభకరమైన పద్ధతులను అన్వేషిస్తుంది యీ ఉప సంఘం.

అరణ్య ఉత్పత్తి పదార్థములకు సరియైన ధరలునిర్ణయించటానికి కాశ్మీర్ అరణ్యశాఖ మంత్రి శ్రీ డి. ఎస్ మహాజన్ అధ్యక్షత క్రింద మరొక ఉపసంఘం నియమించబడింది. అరణ్యములలో లభించే ముడి సరకును, వివిధపరిశ్రమలకు సరఫరాచేయటంపట్ల యీ ఉప సంఘం శ్రద్ధ వహిస్తుంది.

గనుల తవ్వకంవల్ల అరణ్యాలకు సంభవిస్తున్న నష్టానికి యీ సమావేశంలో ఆందోళనను వ్యక్తీకరించారు. ఈ సందర్భంలో అడవులలోని గనుల త్రవ్వకం వల్ల కలుగుతున్న నష్ట దృష్ట్యా అడవుల చట్టంలో సవరణను ప్రతిపాదించటానికి ఒక నమూనా బిల్లును తయారు చేయటానికి, పశ్చిమ బెంగాల్ అటవీశాఖ మంత్రి శ్రీ ఎ. ఫజలూల్ రహిమాన్ అధ్యక్షతక్రింద ఒక ఉపసంఘం నియమించబడింది.

అరణ్యములను పోషించి, నీటిని అభివృద్ధి పరచటానికి ప్రయోజనకరమైన విజ్ఞానమును ప్రజలలో వ్యాపింపజేయటానికి ఉత్తర ప్రదేశ్ అరణ్యశాఖ మంత్రి శ్రీ అలుగు రాయ శాస్త్రి అధ్యక్షత క్రింద ఏర్పరచిన ఉపసంఘం కృషి చేస్తుంది.

ఈ సమావేశానికి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ రాంసుభాగ్ సింగ్ అధ్యక్షత వహించారు.

రోడ్డు ప్రక్కనవున్న కాలవగట్లపైనను దేశంలోని బంజరు భూములలోను. అరణ్యములను పెంచాలని యీ సమావేశంలో తీర్మానించారు.

ప్రైవేటు కంపెనీలలో రిటైర్డ్ సివిల్ ఉద్యోగాల నియామకం

న్యూఢిలి జూన్ 18

ఆల్ ఇండియా సర్వీసుకు, అంటే ఐ. ఎ. ఎస్. ఐ. ఎ. ఎస్. ఐ. పి. ఎస్. కు చెందిన 80 మంది రిటైర్డ్ ఉద్యోగులు, కేంద్ర రక్షణాంగ మంత్రిత్వ శాఖ అనుమతితో. వ్యాపార సంస్థలలో ఉద్యోగంలో ప్రవేశించారు.

సెంట్రల్ సర్వీస్, క్లాస్1 శాఖలకు ఉద్యోగుల విషయంలో, వేటి పరిపాలనాధికారం కింద ఆ ఉద్యోగులు వుంటారో ఆ మంత్రిత్వ శాఖలే వారికివ్యాపార సంస్థలలో ప్రవేశించటానికి అనుమతిని యిస్తారు.

పింఛనీరు, ముందుగా కేంద్రప్రభుత్వ అనుమతిని పొందంది, అతడు రిటైరైన తర్వాత రెండు సంవత్సరాల వరకు వ్యాపార సంబంధమైన ఉద్యోగంలో ప్రవేశించ రాదని సేవా నిబంధనలలో వుంది.

ఆఫీసుకు సర్వీస్‌లో వుండగా అతడు ఉద్యోగంలో ప్రవేశించ కోరుతున్న యజమాని యెడల ప్రత్యేకాభిమానం చూపాడా. లేక ఆ కంపెనీలో అతడు నిర్వహించ వలసిన వ్యాపార సంబంధమైన విధులలో ప్రభుత్వ సేవలో అతడు గడించిన అనుభవం, విజ్ఞానం ఉపయోగించటానికి నీలుండి ఆ విధంగా ఆ యజమానికి యితరులకు లేని అనుకూలత సమకూడటానికి అవకాశం వుంటా—ఈ విషయాలను ప్రభుత్వం అతనికి వ్యాపార సంస్థలో ప్రవేశించ అనుమతి యివ్వటానికి ముందు విచారిస్తుంది.

ఇంగేగాక ఆ ఆఫీసుకు నిర్వహించ వలసిన విధులు ప్రభుత్వానికి వ్యతిరేకమైనవిగా వుండరాదు. అతడు చేరే ఆ ఉద్యోగం కూడా గొప్పదై ఉండాలి.

సింహళం నుంచి బౌద్ధ సన్యాసుల రాక

న్యూఢిల్లీ, జూన్ 18

ప్రముఖ బౌద్ధ సన్యాసుల బృందం ఒకటి కొలంబో నుంచి ఈ రోజున ఢిల్లీకి వచ్చింది విద్యాలంకార, విద్యోదయ విశ్వవిద్యాలయాల రైరెక్టరు, ఉపాధ్యాయుడుతో సహా ఈ బృందంలో ఐదుగురు సభ్యులుంటారు

సింహళ ప్రభుత్వ అధికారి ఒకరు గూడా ఈ బృందంలో వుంటారు.

ఢిల్లీలో వున్న కాలంలో వీరు వైజ్ఞానిక పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్‌ను దర్శిస్తారు. చారిత్రిక ప్రాముఖ్యం గల స్థలాలను. బుద్ధ విహార్, నేషనల్ మ్యూజియంను చూస్తారు.

సాంస్కృతిక సంబంధాల భారతీయ మండలికి అతిథులుగా వీరు యిక్కడ వుంటారు.

ఆరు ఆఫ్రికారాజ్యాలకు పశ్చిమ జర్మనీ సైనిక సహాయం

బాన్, జూన్ 13 (ఎ.పి)

నైజీరియా, గినీ,స్కూడాన్,సోమాలియా, మెడగాస్కర్, లిబియాలకు సైనిక సహాయం అందజేసే విషయంపై పశ్చిమజర్మనీ ఒప్పందంకుదుర్చుకొన్నట్టు అధికార ప్రతినిధి తెలిపారు

మరికొందు రాష్ట్రాలకు కూడా సైనిక సహాయం అందజేసే విషయంపై సంప్రదింపులు జరుగుతున్నట్టు ఆయన తెలిపారు అయితే ఆ రెండు దేశాల పేర్లను మాత్రం ఆయన వెల్లడించలేదు.

ఈ ఒప్పందం క్రింద, ఆ దేశాల సైనికులకు పశ్చిమ జర్మనీలో శిక్షణ నిస్తారు. సైనిక పరికరాలను కూడా సరఫరా చేస్తారు.

స్వామీ రంగనాథానంద సింహళ పర్యటన

న్యూఢిల్లీ, జూన్ 13

కలకత్తాలోని రామకృష్ణ మఠం శాఖలూకు సాంస్కృతిక సంస్థకు చెందిన స్వామీ రంగనాథానందా సింహళంలో పర్యటన జరపడానికి వీలుకల్పించే నిమిత్తం భారత ప్రభుత్వ సాంస్కృతిక కార్యక్రమం క్రింద ఆయనకు ప్రయాణపు సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

స్వామిరంగనాథానంద అక్కడ్కడ్కడ ప్రసంగాలిస్తూ జూన్ 7వ తేదీ నుంచి 17వ తేదీ వరకు సింహళ ద్వీపంలంతటా పర్యటించడానికి వెళ్ళనున్నారు.

తూర్పు పాకిస్తాన్ తుఫాన్ బాధితులకు ఇండియా సహాయం

న్యూఢిల్లీ, జూన్ 13

తూర్పు పాకిస్తాన్‌లో తుఫాను వలన బాధలకు గురైన వారి సౌకర్యార్థం భారత దేశంనుంచి మందులు, వస్త్రాలు మొదలైనవి ఏరైవేల రూపాయలు విలువ చేసేవి పంపబడినాయి. ఇందుకు తోడు 600 టన్నులు బరువుగల గాల్వనైజ్డ్ ఇనుపరేకులను గూడా యిందులైజేటాయించారు.

తుఫాన్ వలన తూర్పు పాకిస్తాన్ ప్రజలు అధికకష్టాలకుగురై నష్టాలకు లోను కావటం గుర్తించి భారత ప్రభుత్వం. మందులు వస్త్రాలు మొదలైనవి మరికొంత సహాయం అవసర మేమో తెలుపుమని గూడా పాకిస్తాన్ ప్రభుత్వాని కోరింది. నేడు మరో 10 వేల రూపాయలవిలువకల ఔషధాలను పంపించారు.

బెర్లిన్‌లో అంతర్జాతీయ చలన చిత్రోత్సవం

న్యూఢిల్లీ, జూన్ 13

1968 జూలై 21 వ తేదీనుంచి జూలై 2వ తేదీ వరకు బెర్లిన్‌లో జరిగే 18 వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలకు రేడియో, సమాచార మంత్రిత్వ శాఖకు చెందిన ఫిల్మ్స్ శాఖ హిమాలయాల సౌందర్యాన్ని చిత్రీకరిస్తూ తీసిన డాక్యుమెంటరీ చిత్రాన్ని కూడా పంపుతున్నారు.

ఈ ఈస్ట్‌మన్ వర్ణచిత్రంలో హిమాలయ పర్వతాలలో హిమపాతం, మంచు దిబ్బల అపూర్వ సౌందర్యాన్ని, ప్రకృతి రామణీయతను చిత్రీకరించారు.

పశ్చిమ దిక్కున నంగా పర్వత్ నుంచి తూర్పున నాంఛా బర్వా వరకు వ్యాపించిఉన్న ఈ పర్వతాలలో 186పైచిలుకు శిఖరాలు ఎత్తు 20,000 అడుగులకు మించి ఉన్నది. వీటిలో నీలకంఠ్, నందకోట్, కాంచనగంగ, కైలాస పర్వతం ముఖ్యమైనవి.

ఇక్కడ పెద్ద పెద్ద మంచు దిబ్బలు ఎలా ఏర్పడతాయో కూడా ఇందులో చూపించారు. ఇచ్చటి హిమపాతం భారతదేశపు వర్షపాతాన్ని ప్రభావితం చేస్తుంది. ఇచ్చటి మంచు దిబ్బలు కరిగి ప్రవహించడం మూలంగానే కొండ వాగులు ఏర్పడ్డాయి. ఇవిగంగా, యమునా బ్రహ్మపుత్ర కోసీ వంటి అనేక నదులకు జన్మస్థానాలు. ఈ ప్రాంతాల మనోహర దృశ్యాలను ఈ చిత్రంలో చూపించారు.

ఎంతో వ్యయప్రయాసలకోర్చి ఫిల్మ్స్ శాఖ ఈ చిత్రాన్ని నిర్మించింది.

నూనె కల్తీనేరంపై పర్కనికి జరిమానా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 18

ఖైరతాబాద్‌లో నివసిస్తున్న ఒక కిరాణావర్తకుడు కూర జాలయ్య కల్తీ నూనెలు విక్రయించిన నేరానికి, శ్రీ వి. ఎ. యాదగిరిరావు. మూడవసిటీ మెజిస్ట్రేటు, రు 290 లు జరిమానా లేక రెండు నెలలు కఠిన శిక్ష విధించారు.

పుదుచ్చేరిలో ప్రధాని నెహ్రూకు ఘనస్వాగతం

పుదుచ్చేరి జూన్ 13 (పి టి ఐ)

నైవేలీనుండి ఈ ఉదయం ఇక్కడకు వచ్చిన ప్రధానమంత్రి శ్రీ నెహ్రూకు పుదుచ్చేరి ప్రజానీకం బ్రహ్మాండమైన స్వాగతం ఇచ్చింది

చీఫ్ కమిషనర్ శ్రీ ఎస్. కె. దత్తా, ప్రజాప్రతినిధులు, అధికారులు,తదితరులు కడలూర్ పుదుచ్చేరి సరిహద్దు ప్రాంతంలో శ్రీ నెహ్రూకు స్వాగతం చెప్పారు.

కడలూరు పుదుచ్చేరి మధ్య ఉన్న పన్నెండుమైళ్ళ మార్గానికి ఇరువైపులా వేలాది ప్రజలు కారులుతీర్చి ప్రధాని వేగంగా కారులో పోతుండగా హర్షధ్వానాలతో స్వాగతం పలికారు. మార్గం అంతా పెద్దపెద్ద తోరణాలతోను, పతాకాలతోను రమణీయంగా అలంకరించారు.

ఫ్రెంచి పాలననుండి పట్టరీత్యా భారత దేశానికి సంక్రమింపచేసిన అనంతరం పుదుచ్చేరిని ప్రధాని సందర్శించటానికి ఇదే ప్రథమం.

ప్రధానివెంట మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్, కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలమంత్రి, శ్రీ సి. సుబ్రహ్మణ్యం మద్రాసు ప్రభుత్వ మంత్రులు ఉన్నారు.

ప్రధాని కార్యక్రమంలో మొదటి అంశం శ్రీ అరవిందయోగి ఆశ్రమంలోని మాతృశ్రీ సందర్శనం.

దర్శన మందిరంలో శ్రీ నెహ్రూ మాతృశ్రీతో పదిహేను నిముషాలు సంభాషించారు.

తరువాత శ్రీ అరవిందుల సమాధిపై శ్రీ నెహ్రూ పుష్పగుచ్ఛాన్ని ఉంచారు. అనంతరం ఆయన ఆశ్రమం శాఖాలుకు అంతర్జాతీయ విద్యా కేంద్రాన్ని చుట్టి వచ్చారు. ఆయన ఆశ్రమ గ్రంథాలయాన్ని కూడా సందర్శించారు.

ఆశ్రమం నుండి బయటకు వస్తూ శ్రీ నెహ్రూ ఫ్రెంచి ప్రభుత్వం "భారతీయ సంస్కృతి" (ఇండాలజీ)పై నిర్వహిస్తున్న ఫ్రెంచి బోధనా కేంద్రాన్ని కూడా ఆయన తిలకించారు. ఆనమ శాస్త్రాల ఫ్రెంచి అనువాదాల్ని కూడా ఆయన చూశారు.

ప్రధానికి, ఆయన బృందానికి పుదుచ్చేరి చీఫ్ కమిషనర్ మధ్యాహ్నం విందు చేశారు.

ఈ సాయంత్రం ప్రధాన మంత్రికి పౌరసన్మానం జరుగుతుంది. ఒక పిల్లల విన్యాసంలో హాజరైన పిమ్మట శ్రీ నెహ్రూ ఒక బహిరంగ సమావేశంలో ప్రసంగిస్తారు

నిజామ్ కాలేజీలో చాదర్ ఘాట్ కళాశాల విలీనం

హైదరాబాద్, జూన్ 13

నైజాం కాలేజీలో చేరటానికి ఎక్కువ మంది విద్యార్థులు వస్తున్నందువల్ల, ఈ కాలేజీలో ప్రవేశం దొరకటం కష్టంగా వుంది. పి.యు.సి. (మానవ శాస్త్రంలో మాత్రమే విద్యార్థులను తీర్చుకొంటున్న చాదర్ ఘాట్ కాలేజీలో గడచిన కొద్ది సంవత్సరాలనుండి కనీస ప్రమాణం పరిమితికైనా విద్యార్థులు చేరటంలేదు.

కాబట్టి పరిపాలనా సౌకర్యం దృష్టిలోను, నైజాం కాలేజీకొత్తిడి తగ్గించాలనే అభిప్రాయంతోను, చాదర్ ఘాట్ కాలేజిని, నైజాం కాలేజీలో విలీనం చేయాలని ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్ణయించినట్టు ఒక ప్రకటన తెలువడింది. దీనివల్ల చాదర్ ఘాట్ కాలేజి. నైజాం కాలేజికి శాఖగావుంటుంది. నైజాం కాలేజీలో 1968–64 నకు నిర్వహించే పి. యు. సి (మానవశాస్త్రం(తరగతులు ప్రస్తుతపు చాదర్ ఘాట్ కాలేజీలో నెలకొల్పుతారు. అందువల్ల చాదర్ ఘాట్ కాలేజికి విద్యార్థులను చేర్చుకోవటం వుండదు.

చాదర్ ఘాట్ కాలేజీ, నైజాంకాలేజీలో ఒక భాగంగావుండి, యీ కాలేజి ప్రిన్సిపాల్ పరిపాలనాధికారం క్రింద పని చేస్తుంది.

ఆఫ్రికా విమాన నిధికి టాంగాన్యీకా 30 వేల పౌన విరాళం

దారుస్సలామ్, జూన్ 18

పరాధీన ఆఫ్రికా రాజ్యాల విమోచన నిధికి టాంగన్యీకా ప్రభుత్వం 30 వేల పౌన్లు విరాళ మిచ్చింది.

న్యూఢిల్లీ, జూన్ 13 (ఎ. పి)

పదిలక్షల రలరా ఇంజక్షన్ల మందు యూనిట్లను మలయాకు భారతదేశం కానుకగా యిచ్చింది.

మలక్కాలో కలరావ్యాధి వ్యాపించగానే మందుకోసమని మలయా అభ్యర్థించింది.

స్విట్జర్లాండ్ ప్రభుత్వ స్కాలర్ షిప్పులు

న్యూఢిల్లీ, జూన్ 13

1968–64 వ సంవత్సరంలో స్విట్జర్లాండ్ ప్రభుత్వం ఇచ్చే స్కాలర్ షిప్పుల నిమిత్త ఈ క్రింది అభ్యర్థులు ఎన్నిక అయ్యారు.

శ్రీ వి. టి. జోషి (రసాయనశాస్త్ర) శ్రీ యస్. వి. తోప్కార్ (సివిల్ ఇంజనేరింగు) శ్రీ కె. విశ్వనాథన్ (భూగర్భశాస్త్రం).

కేంద్ర ప్రభుత్వ వైజ్ఞానిక పరిశోధన సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ ఈ స్కాలర్ షిప్పులను నిర్వహిస్తున్నది.

దేవిక సౌందర్య రహస్యం...

'లక్స్‌వల్ల నా చర్మ సౌందర్యం అతిమనోహరం'

అనుచున్నది ఈ సుందర తార

డ్రెస్సింగ్ టేబుల్ మీద కనిపిస్తున్నవి: నా సౌందర్య సంరక్షణలో నా లక్స్‌కి ప్రాధాన్యం. నాది శుభ్రమైన, సౌమ్య మగు, సున్నితమైన చర్మం...నా చర్మ సౌందర్యానికి అదనపు సొగసు! నా చర్మ సౌందర్యానికి కూడాను. మీ చర్మ సౌందర్య సంరక్షణ గురించి పరిశుభ్రమైన లక్స్ శ్రద్ధ వహించండి మరి!

LUX

లక్స్ టాయ్‌లెట్ సబ్బు సినిమా తారలకు సౌందర్యమునిచ్చే శుద్ధమైన, సౌమ్యమగు సబ్బు 4 వానవెల్లి రంగులలోను, తెలుపులోను వున్నది.

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

LTS.146-140 ఎక్స్

వెనిజులాలో కమ్యూనిస్టుల అరెస్టుకు ఉత్తర్వు

హత్యా ప్రయత్నం కారణంగానే చర్యగైకొన్నట్టు అధ్యక్షుని ప్రకటన

కారికాస్, జూన్ 13 (ఎ. పి.)

విప్లవకారులు తనను హత్యచేయ జానికి యత్నించినందువల్ల దేశంలోని కమ్యూనిస్టులను యావన్మందినీ అరెస్టు చేయవలసినదని ఉత్తర్వు జారీ చేసినట్టు వెనిజులా అధ్యక్షుడు రోములో బెటాన్‌కోర్టి గత రాత్రి తెలిపారు.

కారికాస్‌కు ఆగ్నేయ దిశలో 275 మైళ్ళ దూరాన గల సియుడాడ్ బోలివర్ వద్ద ఆర్బిలిపస్ భవనానికి నిన్న ప్రారంభోత్సవం జరపవలసిన ఉన్న సమయంలో విప్లవకారులు అక్కడ టైమ్ బాంబు పెట్టారని గత రాత్రి టెలివిజన్‌లో ప్రసంగిస్తూ ఆయన అన్నారు.

ఇద్దరు విప్లవకారులను పోలీసులు పట్టుకున్నారు. మరొక వ్యక్తి తప్పించుకున్నాడు. అత్యధిక శక్తిగల మరొక బాంబును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

లావోస్ మితవాదపక్ష పట్టణంపై పాథెట్ లావో సేనల కాల్పులు

వియంటైన్, జూన్ 13 (ఎ.పి.)

మితవాదపక్షానికి కంచుకోట అయిన అత్తోపీ పట్టణంపై కమ్యూనిస్టు అనుయాయి పాథెట్ లావో సేనను నేటి ఉదయం అగ్నిగోళాల వర్షం కురిపించడం ప్రారంభించినట్టు ఇక్కడకు చేరిన వార్తలద్వారా తెలుస్తున్నది.

దక్షిణ వియత్నామ్ సరిహద్దుకు సమీపంలో గల ఈ పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరానికి ఈ గోళాలు వచ్చిపడ్డాయి.

పంచాయితీ సభ్యుల పదవీకాలం పొడిగింపు

హైదరాబాదు, జూన్ 18

ఆంధ్ర ప్రాంతంలోని కొన్ని పంచాయితీలకు 1960వ సంవత్సరంలో ఎన్నికలు జరిగాయి. కాబట్టి అట్టి పంచాయితీలకు 1968వ సంవత్సరంలో తిరిగి ఎన్నికలు జరుగవలసివుంది. 1963వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయితీల బిల్లులో పంచాయితీల కాలపరిమితిని 1964 జూలై మొదటి తేదీవరకు పొడిగించడానికి నిబంధన చేర్చబడింది. ఈ బిల్లు ప్రస్తుతం శాసనసభలో నిలిచివుంది. ఈ బిల్లు శాసనరూపం దాల్చేలోగా ఇప్పుడు ఇటువంటి పంచాయితీ సభ్యుల పదవీకాలాన్ని 1963 డిశంబరు 31వ తేదీవరకు పొడిగించడం అవసరమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించి తదనుగుణ్యంగా. 1963 డిశంబరు 31వ తేదీలోగా పదవీకాలంముగిసే ఆంధ్రప్రాంతంలోని పంచాయితీ సభ్యులందరి పదవీకాలాన్ని 1968 డిశంబరు 31వ తేదీ వరకు పొడిగించడానికి ఉత్తర్వులిచ్చింది.

ఇతర ఖండాలకు వార్తలు పంపటంలో 'రిలే' ఉపగ్రహం తోడ్పాటు

న్యూయార్క్, జూన్ 13

షికాగో–ఒక ఖండంలో అచ్చయిన వార్తా పత్రిక ప్రతిని అమెరికా వార్తా ప్రసారాల ఉపగ్రహం "రిలే" ద్వారా అపటికప్పుడే, దాదాపు అదేక్షణంలో మరొక ఖండంలో అచ్చువేయటం సాధ్యపడింది.

షికాగోలో జరిగిన అమెరికన్ వార్తా పత్రికల ప్రచురణకర్తల సమావేశం సందర్భంలో జూన్ 10 వ తేదీన ఒక ప్రాంతపు వార్తను అప్పుడే ఇతర దూర ప్రాంతాలకు ప్రసారం చేసి అక్కడి పత్రికలలో అచ్చు అయ్యేట్లు చేయటం ఎట్లాగో ప్రదర్శించటం జరిగింది.

ఈ ప్రయోగం ఇట్లా జరిగింది.

రిలేయోడి జనేరోలోని విలేఖరులు "రిలే" ద్వారా అమెరికాకు వార్తలు ప్రసారం చేయటానికి టెలిఫోన్‌లో వార్తలను పైలు చేశారు.

నూట్లే (న్యూజెర్సీ)లోని అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) శాలూకు భూతల కేంద్రం "రిలే" ఉపగ్రహం నుంచి సంకేతాలను అందుకొని కేమ్‌డెన్ (న్యూజర్సీ)కు పంపింది.

కేమ్‌డెన్‌లో అమెరికా రేడియో కార్పొరేషన్ నిర్మించిన ఒక 801–కంప్యూటర్ వార్తా పత్రిక శాలం పైలులో ఈ వార్తలను అమర్చి వేసుకొని వీటిని మార్చి భూతల మార్గం ద్వారా షికాగోకు ప్రసారం చేసింది. అక్కడినుంచి అమెరికాలో వందలాది పత్రికా విలేఖరులకు ఆటోమాటిక్ పైపు నెట్టింగులకు ప్రసారం చేయటం జరిగింది,

రేడియోడి జనేరోలో వార్తల ప్రతిని పైలు చేయటానికి అవి వేలాది మైళ్ళ దూరంలో ఉన్న అమెరికా వార్తా పత్రికలలో ప్రచురించబడటానికి మధ్య పట్టిన వ్యవధికొద్ది నిమిషాలుమాత్రమే.

గత డిసెంబరు 18 నుంచి ప్రదక్షిణ కక్ష్యలో ప్రశోళపెట్టబడిన రిలే ఉపగ్రహం కమ్యూనికేషన్ల ప్రసారాలలో 600 పైచిలుకు ప్రయోగాలు చేసింది.

పొదుపుపై గేయరచన పోటీ ఫలితాల ప్రకటన

హైదరాబాద్ జూన్ 13

ఆంధ్రప్రదేశ్ జాతీయ పొదుపు ఉద్యమసంస్థ తెలుగు, ఉర్దు, ఇంగ్లీషు భాషలలో పొదుపుపై గేయరచనపోటీ నిర్వహించింది. ఈ పోటీ.ఫలితాలుదిగువ ఇవ్వబడినాయి. ప్రీమియంపైన్రైజ్ బాండ్ల రూపంలో బహుమతులు ఇస్తారు:—

మొదటి బహుమతి రు. 100 దాచుకోవడం నేర్చుకో॥ రచన: శ్రీ మతి సి. హెచ్. సరోజినిదేవి శేరాఫ్ శ్రీ ఎం. రామమూర్తి ఎం.ఇ.డి. 3–5 క్వార్టర్స్, 1. లింక్ రోడ్డు, ఐ. ఎ. టి. కాపంస్. మద్రాసు–96.

రెండవ బహుమతి రు. 50 :పొదుపు చేయర॥ రచన: శ్రీ చెరుకుమిల్లి భాస్కరావు. బి, ఎ., బి. ఇ, డి. 1–8–95 చిక్కడపల్లి, హైదరాబాద్:

మూడవ బహుమతి రు. 25:— ॥పొదుపుగా వాడాలి॥ రచన: శ్రీ ఎం, వి. శివరామకృష్ణ అసిస్టెంట్ ఆర్గనైజర్ (ఎ. డి. పి) భూదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్. హైదరాబాద్.

మూడవ బహుమతి ॥అవర్ గాజ్॥ రచన: శ్రీ సి హెచ్. భాస్కరావు బి, ఎ,, బి. ఇ. డి. 1–8–95, చిక్కడపల్లి, హైదరాబాదు.

రాష్ట్రంలో మద్యనిషేధ పరిశీలక బృందంపర్యటన

హైదరాబాద్, జూన్ 13

ప్రణాళిక సంఘం, భారత ప్రభుత్వం మద్యనిషేధ పరిశీలక బృందాన్ని నియమించాయి. పంజాబ్ హైకోర్టు రిటైర్డు జడ్జి శ్రీ షేక్ చింద్, ప్రణాళిక సంఘం కార్యక్రమాల సలహాదారు శ్రీ ఆర్. ఎస్. కృష్ణస్వామి, కొత్త ఢిల్లీలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ ప్రొఫెసర్ శ్రీ ఎ. ఎం. ఖుస్రూ ఈ బృందం సభ్యులుగా వుంటారు వీరు ఆంధ్రప్రదేశ్‌లో ఈ నెల 17 వ తేదీ నుంచి 21 వ తేదీవరకు పర్యటిస్తారు.

రక్షణ నిధికి విరాళాలు

హైదరాబాద్, జూన్ 13

ముఖ్యమంత్రికి హైదరాబాదు "గ్రీన్ లాండ్స్"లో 1963 జూన్ 7వ తేదీన దిగువ విరాళాలు అందాయి:—

సికింద్రాబాద్ క్లబ్. సికింద్రాబాదు రు 5000. శ్రీ పి. రామిరెడ్డి, సుప్రీంకోర్టు న్యాయవాది, న్యూఢిల్లీ రు. 1,000 శ్రీ ఎం. వి. కృష్ణయ్య గూడూరు. రి

జూన్ 7వ తేదీ నాటికి "గ్రీన్ లాండ్స్"కు జాతీయ రక్షణనిధి నిమిత్తం రు 1,46,589,15 ల రొక్కం, రు. 28 50 865.29 ల మేరకు చెక్కులు విరాళాలుగా అందాయి.

రాజమండ్రిలో త్వరలో హోమ్ గార్డు దళం ఏర్పాటు

(ఆంధ్రభూమి విలేఖరి)

రాజమండ్రి, జూన్ 18

నమ్మక ద్రోహాలో మిత్రులమైన మన దేశం మీద దాడి చేసిన చైనాను ఒకవేళ రాజీకుదిరినా నమ్మజాలమనీ, ఒకవేళ ప్రస్తుత అత్యవసర దేశస్థితి తొలగించబడ్డా ఎప్పుడైనా తిరిగి ప్రవేశపెట్ట బడే స్థితి కలగ వచ్చునని, కష్టపడి సాధించుకున్నమన స్వాతంత్ర్యాన్ని రక్షించుకొనుటకు ప్రతిస్త్రీ–పురుషుడూ ఎట్టి త్యాగానికైనా సిద్ధపడాలనీ, నిన్న సాయంత్రం యిక్కడ స్థానిక ఆఫీసర్స్ క్లబ్బులో జరిగిన–సివిల్ రైఫిల్ ట్రయినీసుకు సదస్సులో, ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖాధిపతి శ్రీ ఎ.కె.కె. నంబియార్ అభిభాషించారు.

ఈ సదస్సుకు తూర్పు గోదావరి జిల్లా సెషన్సు జడ్జి శ్రీ బి ఎస్. రామమోహనరావు అధ్యక్షత వహిస్తూ—శ్రీ నంబియార్ దంపతులకు స్వాగతం చెప్పారు.

శ్రీమతి లక్ష్మి నంబియార్ సివిల్ రైఫిల్ ట్రయినీసుకు యోగ్యతా పత్ర ప్రదానం చేశారు.

శ్రీ కె. రామారావు ప్రశ్నకుత్తర మిస్తూ శ్రీ నంబియార్ రాజమండ్రిలో త్వరలో రెండు హోంగార్డు కం

పశ్చిమ బెంగాల్ గ్రామంపై 600 మంది పాకిస్తానీయుల దాడి

కలకత్తా జూన్ 13 (యు.ఎన్.ఐ.)

తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళం తోడ్పాటుతో సుమారు 600 మంది పాకిస్తానీయులు బాడియా జిల్లాలోని గోంగ్రా గ్రామంపై నిన్న దాడి చేసారు.

దుండగీళ్ళు బాంబులు అరటి కెట్లను నరికివేసి, పశువులను వంట పాత్రల మీదికి తోలారు.

పూనాలోని సైనిక వైద్య కళాశాలలో ప్రవేశం

న్యూఢిల్లీ, జూన్ 18

పూనాలోని సాయుధ బలాల వైద్య కళాశాలలో ఎం. బి. బి. ఎస్. కోర్సులో ప్రవేశించటానికిగాను పూర్తి చేయబడిన దరఖాస్తు పారాలను పంపటానికి ఆఖరు తేదీని 1968 జూన్ 29 వాయిదా వేసారు.

ఈ కోర్సులో ప్రవేశింపగోరే విద్యార్థులు ప్రీ ప్రొఫెషనల్ (మెడికల్), ప్రీ మెడికల్ లేదా రసాయనిక శాస్త్రం (అర్గానిక్ కెమిస్ట్రీ) (రసాయన శాస్త్రంతో సహా) భౌతిక శాస్త్రం, శారీరక శాస్త్రంలో ఇంటర్ సైన్స్ పరీక్షలో ఉత్తీర్ణులై వుండాలి. వారు ఇంగ్లీషు, విజ్ఞాన శాస్త్రపాఠ్యాంశాలలో 50 శాతానికి తక్కువ లేకుండా మార్కులను పొందివుండాలి. 1968 ఆగస్టు 1 నాటికి వారి వయసు 16 నుంచి 19 సంవత్సరాల లోపల వుండాలి. బి. ఎస్.సి. పరీక్షయందు ఉత్తీర్ణులైన విద్యార్థుల విషయంలో వయస్సుగరిష్ట పరిమితి 21 సం. లు వుంటుంది. అంతేగాక 50 శాతం మార్కులు రావాలన్న నిబంధన గూడా సడలించబడుతుంది. లిఖిత పరీక్షను, న్యూఢిల్లీ, బొంబాయి, మద్రాసు, కలకత్తా లేదా లక్నోనగరాలలో జరుపబడేఇంటర్ వ్యూ ఆధారం చేసుకొని తుది ఎన్నిక జరుగుతుంది.

మొత్తం 120 మంది విద్యార్థులను ఈ కోర్సులో ప్రవేశపెట్టు కుంటారు. వీరిలో 60మందికి స్టయిపెండును ఇవ్వటానికై ఎన్నుకుంటారు. వీరిలో వైద్య విద్యార్థి సైనికులని (మెడికల్ కేడెట్లు) పిలుస్తారు. అట్టి వైద్యవిద్యార్థి సైనికులకు నెలకు రూ75/-నుంచి 100 వరకు స్టయిపెండ్ యిస్తారు. వారు కోర్సులో ఏయేవాటిలో వుంటారో వాటిమీద అది ఆధారపడుతుంది. వారు ట్యూషన్ ఫీజును చెల్లించ నవసరం లేదు. అయితే వారు భోజనానికి, వసతిగృహానికి అయ్యే ఖర్చులను, యితర ఖర్చులను చెల్లించాల్సి వుంది, ఎం. బి. బి. ఎస్. పరీక్షలో ఉత్తీర్ణులైన తరువాత వారు సేన వైద్య దళంలో శాశ్వత కమీషన్ ఆఫీసర్లుగా పనిచేయాలి. మిగతా విద్యార్థులకు స్టయిపెండు యివ్వరు. వారు ఈవిధంగా సేవ చేయాలనే నిబంధన గూడాలేదు.

వైద్య డైరెక్టరు జనరల్, సాయుధబలాల వైద్య సేనల పేరిట ఒక రూపాయికి క్రాస్డ్ పోస్టల్ ఆర్డరును పంపి, వైద్య డైరెక్టర్ జనరల్, సాయుధబలాల వైద్య సేనలు, రక్షణ మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ—11 నుంచి నిర్ణీత దరఖాస్తు ఫారాన్ని వివరాలతో కూడిన ప్రాస్పెక్టస్‌ను పొందవచ్చును.

భారతీయ సంస్కృతిపై బాపట్ల రోటరీక్లబ్‌లో పురుషోత్తం ప్రసంగం

(ఆంధ్రభూమి విలేఖరి)

బాపట్ల, జూన్, 18

భారతీయ సంస్కృతిపై బాపట్ల రోటరీక్లబ్‌లో జరిగిన సభలో ప్రముఖ రచయితలూ, విమర్శకులూ అయిన బొబ్బిలి కళాశాల ఆంధ్ర శాఖాధిపతి శ్రీ బొడ్డుపల్లి పురుషోత్తం ప్రసంగించారు. భారతీయ సంస్కృతి అగాధమైంది, అపారమైందని, దీని పునాదిపైనే యితిహాస, కావ్యవాఙ్మయాలు నిర్మించబడినవి, వైదిక సంస్కృతినంతా ఆ కళింపు చేసుకొనే శక్తి సామర్థ్యాలు మన కందరకూ లేక పోయినా భారతీయ యుగ ప్రతినిధియగు వాల్మీకి మేథోద్దీపక యుగ ప్రతినిధియగు వ్యాసుని. రసానంద యుగ ప్రతినిధియగు కాళిదాసుని వాఙ్మయం అవగాహన చేసుకుంటే భారతీయ సంస్కృతిని పరిపోషించినట్లే అవుతుందనీ ఆయన అన్నారు. సభకు పలువురు పుర ప్రముఖులు హాజరైనారు క్లబ్ అధ్యక్షులు శ్రీ యస్. యస్. జగన్నాథస్వామి అధ్యక్షత వహించారు కార్యదర్శి శ్రీ కర్లపూడి వేంకటేశ్వర్లు, శ్రీ పురుషోత్తంను సభికుల కెరుకపరచి వారి సాహిత్య సేవలను కొనియాడారు. చివరలో శ్రీ వేంకటేశ్వర్లు వందన సమర్పణ చేశారు

రాజమండ్రి జనసంఘ మండలి సమావేశం

(ఆంధ్రభూమి విలేఖరి)

రాజమండ్రి, జూన్ 18

డాక్టరు మల్లి కార్జునరావు అధ్యక్షతన రాజమండ్రి మండలి జనసంఘ కార్యవర్గ సమావేశం ఇటీవల ఇక్కడ జరిగినది. ఈ క్రింది తీర్మానాలను కమిటీ ఆమోదించింది:

నేటి అత్యవసర పరిస్థితులలో అన్ని మాతాన్వాదమైన కమ్యూనిస్టు పార్టీ వారి నాయకుల కార్యకలాపాలను కనిపెట్టి విచారించుటకు విచారణ సంఘాన్ని నియమించమని రాష్ట్ర కేంద్ర స్థాయిలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వములను కోరారు. జాతికి గౌరవ చిహ్నమైన విదేశానందశిలపై కట్టిన పతకపై గూండాలు జరిపిన విధ్వంసక చర్యలకు యీ కమిటీవారు తమ తీవ్ర నిరసన తెలియచేస్తూ శిలపై విధ్వంసక చర్యలు జరిపిన నేరస్థులనుపట్టి శిక్షించమని మద్రాసు ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ స్వామి విదేశానందశిలా విగ్రహాన్ని కన్యాకుమారివద్ద విదేశానంద శిలపైనే ప్రతిష్ఠించవలసినదని సెంటినరీ అండ్ రాక్ మెమోరియల్ కమిటీ వారిని మద్రాసు ప్రభుత్వాన్నీ వారు కోరారు.

ప్రభుత్వ విధానంవల్ల నిరుద్యోగులైన స్వర్ణకారులను ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం చర్యలు గైకొని శాశ్వతమైన ఏర్పాట్లు జరిగేవరకు వెంటనే నెలసరి ఆర్థిక సహాయం చేయమని ప్రభుత్వాన్ని కోరారు.

వంచదార వంపిణీకి కార్డు పద్ధతి నిర్ణయం జరపాలని చేసినందుకు హర్షం తెలుపుతూ ఈ విషయంలో సహకరించడానికి నిర్ణయించారు.

సోషలిస్టు పార్టీల ఏకీకరణపై పీటర్ ఆల్వారిస్ ఆశాభావం

జబల్‌పూర్, జూన్12(పి.టి.ఐ.)

ప్రజాసోషలిస్టు సోషలిస్టు పార్టీలు యిటీవల ఢిల్లీలో ఏకాభిప్రాయంకు మర్చుకున్న ప్రాతిపదికమీద ఉభయ పార్టీలను ఐకమత్యాన్ని సాధించవచ్చునని శ్రీ పీటరె ఆల్వారెస్ పి.ఎస్.పి నెషనల్ ఎగ్జిక్యూటివు సభ్యులు అఖిల భారత రుణ్వేవనిశారల ఫెడరేషన్ జనరల్ కార్యదర్శి నేటిదినం యిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో అన్నారు.

రెండుపార్టీలకు ఒప్పందంకుదిరితే, సమైక్యతా కృషిని నిర్వహించె అధికారం కలిగిన పి.ఎస్.పి నెషనల్ ఎగ్జిక్యూటివ్ అన్నారు. సంఘం తన పరిధి గలదని ఆయన

పార్టీ చైర్మన్ పదవికి శ్రీ ఆశోక్ మెహతా దేనికి పోటీ చియటం లేదక ఒకరు ప్రశ్నించారు. ప్రస్తుతం పార్టీ దృక్పథంతో శ్రీ అశోక్ మెహతా ఏకీభవించ లేక పోవటమే దీనికి కారణమని ఆయన సమాధానం చెప్పారు. పార్టీ చైర్మన్ పదవి నుండి విరమించ దలచినట్టు శ్రీ మెహత చెప్పారు. కాని తిరిగి ఎన్నికలు జరిగే వరకు చైర్మన్ పదవి నిర్వహించమని శ్రీ మెహతానుకోరినట్టు

చైనా వల్ల ఎప్పుడు ఏ ఉద్రవం వస్తుందో ముందుగా చెప్పటం కష్టం గనుక, ప్రస్తుతం దేశంలో జాతీయ అత్యవసర పరిస్థితి యథాతథంగా వుండాలని శ్రీ ఆల్వారెస్ భావిస్తున్నారు ఈ సందర్భంలో మనకు పశ్చిమ దేశాల సైనిక సహాయం పట్ల ఆయన సంతృప్తిని వెల్లడించారు. ఆయన గోల్డ్ కంట్రోల్ ఉత్తరువును సమర్థించారు.

గోవా, మహారాష్ట్రలో విలీన శాఖాలని శ్రీ ఆల్వారెస్ అభిప్రాయ పడుతున్నారు. రెండు ప్రాంతాలకు భాష, సంస్కృతి, సాంఘిక ఆర్థిక సమస్యం ఒకే పోలిక కలిగి వున్నాయని ఆయన అన్నారు.

అధికారభాషా సమస్యను గురించి ఆయన యిలా అన్నారు.

అధికారభాషా సమస్యను సరియైన దృక్పథము ప్రోదలమువల్ల పరిష్కరించుకోవచ్చు.

కాంగ్రెసు పరాజయాలు

పార్లమెంటు ఉప ఎన్నికలలో అంరోజు పరూకాబాద్ రాజకోట్‌లలో కాంగ్రెసు పరాజయం పొందింది కాంగ్రెసు యొక్క రక్షణ ఆర్థిక విధానాలు పరిజనులు అసంతృప్తి కలిగించినాయి.

రహీమ్ మృతికి నగర మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సంతాపం

హైదరాబాద్, జూన్ 13 (పి. టి. ఐ.)

ఒలింపిక్ ఫుట్‌బాల్ ఆటగాడు ఎస్. ఎ. రహీమ్ మృతికి నగర మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ గతరాత్రి సంతాపం ప్రకటించింది. గతరాత్రి ఈపార్టీ ప్రత్యేక సమావేశం జరిగింది.

భారతదేశంలో ఫుట్‌బాల్ ఆట అభివృద్ధి చెందడానికి రహీమ్ ఎంతో కృషిచేశారని జోహార్లు సమర్పిస్తూ సమావేశం తీర్మానించింది. సభ్యులెల్లరు రెండు నిముషాలపాటు మౌనం పాటించారు.

ఉత్తర సరిహద్దులో కాశ్మీర్ ప్రజల పహరా

బక్షీ గులామ్ మహమ్మద్ ఉద్ఘాటన

శ్రీనగర్ జూన్ 12 (పి టి ఐ)

కాశ్మీర్ ప్రజలు ఇండియా ఉత్తర సరిహద్దుల వెంబడి దారులని సమ విధులను నిర్వహించడానికి చాలా దీక్ష వహించారని కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ గులాం మొహమ్మద్ పేర్కొన్నారు

స్వలాభ పన్నగల విదేశాల వారు కాశ్మీర్ సమస్యను తిరుగదోడ ప్రయత్నించారని, కాని కాశ్మీర్ ప్రజలకు సంబంధినట్టుకు కాశ్మీర్ సమస్యంటూ లేదని శ్రీ బక్షీ నేడు విదేశ విద్యార్థియాత్రిక బృందాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అన్నారు.

జమ్మూ కాశ్మీర్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్లా మాతృభూమి అయిన ఇండియా సార్వత్రికమైన అభివృద్ధి మాత్రమే అని శ్రీ బక్షీ అన్నారు.

విదేశ విద్యార్థుల ప్రశ్నలకు సమాధాన మిస్తూ, కాశ్మీర్‌కు సంబంధించిన మట్టుకు పాకిస్తాన్‌కు గల స్థాయి దురాక్రమణదారు స్థాయేనని పాకిస్తాన్ ప్రజలలో వ్యాపించిన ఆర్థిక అసంతృప్తి మరపింపజేయడానికి పాక్ పాలకవర్గం వారు అనవసరమూ కాశ్మీర్‌నుగురించి మాట్లాడుతూ ఉంటారని శ్రీ బక్షీ అన్నారు

పాకిస్తాన్ ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేశారని, 1947లో అస్థిత్వంలోకి వచ్చిన నాటినుండి నేటివరకు పాకిస్తాన్‌లో ఒక్కసారైనా జనరల్ ఎన్నికలు జరుగలేదని శ్రీ బక్షీఅన్నారు.

వావి వరుసలు లేని ప్రతిపక్ష పార్టీల పరస్పరానురాగం

ప్రధాని నెహ్రూ నిశిత విమర్శ

మదాస్ జూన్ 18 (పి టి. ఐ)

ఒకరాని కొకటి ఉత్తర దక్షిణ ధ్రువాలుగా ఉన్న ప్రతిపక్షాల మధ్య పొత్తు కుదరడానికే వైరా "లంకె" ఉందా అంటే అది కేవలం కాంగ్రెస్ విద్వేషమేనని, ఇంకా స్పష్టంగా చెప్పాలంటే తనపైన వారికి గల ద్వేషమేనని ప్రధాని శ్రీ నెహ్రూ నిన్న ఇక్కడ మాట్లాడుతూ అన్నారు

ఎక్కడా ఫాంతన కుదరని చోట పరస్పరం ప్రదర్శించుకొంటున్న అనురాగం చూడ ముచ్చటగా ఉందని ప్రధాని ఇక్కడ మేరీనా బీచ్‌లో బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

'స్వతంత్ర సోషలిస్టుపార్టీలపొత్తు'

"నన్ను ద్వేషించడంలో, కింపరచడంలో వైనాతో పోటీపడుతున్న పార్టీలు దేశంలో రెండు ఉన్నా వైనా నన్ను దుష్టునిగా చిత్రిస్తూ ప్రతిరోజు తన పత్రికలలో సంపాదకీయాలలో ప్రచురిస్తూ ఉంటుంది. అట్లే స్వతంత్రపార్టీ కూడా నేనంటే సహించదు. అది నా దురదృష్టం. ఇక సోషలిస్టుపార్టీ పోపలిజం సాధిస్తామని చెప్పుకొంటున్న పార్టీ. స్వతంత్రపార్టీతో ఎన్నికలలో పొత్తు కుదుర్చు కున్నది.

స్వతంత్ర పార్టీ పట్ల నాకు అభ్యంతర మేంలేదు. కాని ఆపార్టీ అత్యయిత పట్ల నాకు తీవ్రమైన ఆక్షేపణ ఉందని అని ప్రధాని తమ ప్రసంగ సందర్భంలో అన్నారు.

"ఎన్నికలకోసం పార్టీలు అవకాశవాద పొత్తులు కుదుర్చుకోవడం దేశరాజకీయారంగంలో ఆరోగ్యకరమైనది కాదు. ఒకటో రెండో పార్టీలు కలిసి మంచి ప్రతిపక్షాన్ని నిర్మిస్తే నాకేం అభ్యంతరం లేదు.— అని కూడా ప్రధాని అన్నారు.

ఏమైనా ఈ పార్టీలన్నీ కలిసి కాంగ్రెసుకు ప్రత్యామ్నాయం కాగల ప్రతిపక్షం ఏర్పడగలదని నాకు అనుకోవడం లేదని, ఇట్టి ప్రతిపక్షం కేవలం గందరగోళం, చికాకు మాత్రం కలిగించగలదని శ్రీ నెహ్రూ అన్నారు.

హైదరాబాదు, ఒంగోలు మధ్య రాత్రి నడిచే డీలక్స్ సర్వీస్

హైదరాబాదు, జూన్ 18

ప్రజల కోరికను పురస్కరించుకొని రోడ్డు రవాణా కార్పొరేషన్ 15వ తేదీ నుండి ఒంగోలు, హైదరాబాదు మధ్య రాత్రిపుట నడిచే డీలక్స్ బస్సును ప్రారంభిస్తున్నది. ఈ డీలక్స్ బస్సు నాగార్జునసాగర్, మాచెర్ల, నరసరావుపేట, చింతలూరిపేట మీదుగా వెడుతుంది. హైదరాబాదు నుండి రాత్రి 9 గంటలకు, ఒంగోలు నుండి రాత్రి 8 గంటలకు ఈ బస్సులు బయల్దేరుతాయి.

ఈ డీలక్స్ సర్వీసును ప్రారంభించి నందున హైదరాబాద్ ఒంగోలు రాత్రి ఎక్స్‌ప్రెస్ గుంటూరు వరకే వెడుతుంది. ఈ ఎక్స్‌ప్రెస్ పూర్వంవలె జగ్గయ్యపేట విజయవాడల మీదుగా వెడుతుంది. హైదరాబాద్ గుంటూరుల నుండి రాత్రి 9 గంటలకు ఈ బస్సులు బయల్దేరుతాయి.

హైదరాబాద్, ఒంగోలుల మధ్య డీలక్స్ సర్వీసు ప్రారంభించి నప్పటికీ చిలుకలూరిపేట, ఒంగోలులకు టికెట్లు మాత్రం పెంచడం లేదు.

1978 నాటికి దేశ జనాభా మరి 18 కోట్లు పెరిగే సూచన

ప్రపంచ ఆహార మహాసభలో డాక్టర్ దేశ్‌ముఖ్ ప్రసంగం

వాషింగ్టన్, జూన్ 13 (ఎ. పి.)

పదిహేను సంవత్సరాలలో భారత జనాభా మరో 18 కోట్ల 8 లక్షలుఅంటే ఇప్పుడు అమెరికా పూర్తి జనాభాను మించి పెరగగలదని ప్రపంచ ఆహార మహా సభలో నిన్న వెల్లడైనది.

ఢిల్లీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి. డి. దేశ్‌ముఖ్ మహాసభలో భారత అభివృద్ధి ప్రణాళికల గురించి మాట్లాడుతూ పై విషయం వెల్లడించారు.

ప్లానింగ్ కమిషన్ మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ వి. టి. కృష్ణమాచారి ప్రసంగాన్ని చదువుతున్న డాక్టర్ దేశ్‌ముఖ్ 1961లో ఇండియా జనాభా 48 కోట్ల 80 లక్షలు ఉన్నదని, 1970 నాటికి 49 కోట్ల 20 లక్షలు 1971కి 55 కోట్ల 60 లక్షలు మేరకు పెరగగలదని అంచనా.

తలసరి జాతీయాదాయం 1950 లో యేడాదికి 58 డాలర్లు కాగా 1976 నాటికి 116 డాలర్లకు పెరగ గలదని అభిస్తున్నట్టు డాక్టర్ దేశ్‌ముఖ్ చెప్పారు.

ఈ ఆదాయం 1956లో 58 డాలర్ల నుండి 1961లో 64 డాలర్లకు పెరిగినది. ఇప్పుడు 70 డాలర్లు ఉండగలదని అంచనా.

1961—1976 మధ్య సాలీనా 6 శాతం అధికోత్పత్తిని పాటించాలన్నదే ఇండియాల ధ్యేయమని ఆయన అన్నారు.

వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వబడినదని ఆయన చెప్పారు. నీరు, భూమిని శాస్త్రీయంగా ఉపయోగించు కొనడంద్వారా సమాజాభివృద్ధి ఉద్యమంద్వారా వ్యవసాయోత్పత్తి వృద్ధి పరచడానికి కృషి జరుపుతున్నదని అన్నారు.

ప్రధాని నెహ్రూ నైవేలీ ప్రాజెక్టు సందర్శన

నైవేలి, జూన్ 13 (యు. ఎన్ ఐ)

నైవేలీ లిగ్నైట్ ప్రాజెక్టుసందర్శన "సంతృప్తికరమైన" దని ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడ అన్నారు. ఈ ప్రాజెక్టును ప్రధాని నేడు సందర్శించారు.

"మన పెద్దప్రాజెక్టులలో ఇది ఒకటి. ఈ ప్రాజెక్టు అభివృద్ధిని తిలకించడానికై ఇక్కడకు రావడం మాకు సంతోషకరమైంది. ఈ ప్రాజెక్టును చూసి ముగ్ధుడనయ్యాను" అని ప్రధాని అన్నారు.

కేంద్ర ప్రభుత్వ అధీనంలోని రు. 118 కోట్ల ఈ సమగ్ర ప్రాజెక్టు సందర్శనపై నైవేలీ రైల్వే స్టేషన్ వద్ద పత్రికా విలేకరులకు ప్రధాని తన అభిప్రాయాలను వ్యక్తం చేసారు. ఆయన ఇక్కడి నుండి కడ్డలూరువెళ్లారు.

ఈ ప్రాజెక్టులోని పని వారి కర్తవ్యనిర్వాహణా భావం ప్రశంసనీయమైనదని ఆయన అన్నారు. రష్యా సహాయంతో నిర్మించిన మూతనథర్మల్ స్థంద్ర నిర్మాణం నిర్ణీత కాలానికి ముందుగానే పూర్తి అయిన విషయాన్ని ఆయన పేర్కొన్నారు. ఈ థర్మల్ కేంద్రం ఈనెల 11వ తేదీనుంచి పని ప్రారంభించింది.

ప్రధాని నెహ్రూ మద్రాస్‌నుండి ప్రత్యేక రైలులో నేటి ఉదయం గం. 7 లకు ఇక్కడకు వచ్చారు. కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్, మద్రాస్‌రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకటరామన్ కూడా ఆయనవెంట వచ్చారు.

ఇక్కడకు రాగానే ఆయన ప్రాజెక్టు దగ్గరకు వెళ్ళి రెండు గంటలపాటు సందర్శించారు.

మద్రాసునుండి ఇక్కడకు రాగానే ప్రాజెక్టు దక్షిణదిశకు ప్రధాని కారులో వెళ్ళారు, ఆరంభంలో ఇక్కడే గని త్రవ్వారు.

భూమి నుండి లిగ్నైట్‌ను తోడే పద్ధతిని వైశాక్యులర్స్ సహాయంతో ప్రధాని తిలకించారు. గనులనుండిదిద్దుచ్చక్తి ఉత్పాదిత కర్మాగారానికి దీనిని పంపిణీ చేసి తీసుకెళ్ళేది కూడా ఆయన తిలకించారు. గనులసాంకేతిక పరికరాలు పనిచేసే తీరునుకూడా ఆయన చూసారు ముద్దరూపంలో ఉండే ఇంధన, కర్బణీకరణ స్థలాన్ని కూడా చూసారు. ముద్దరూపంలో ఉండే కర్బణీకరమైన 380 వేల టన్నుల ఇంధనాన్ని ఉత్పత్తిచేసే నిమిత్తం ఈ కర్మాగారాన్ని నిర్మిస్తున్నారు. వీటిని తయారు చేయడానికి సంవత్సరానికి 18 లక్షల లిగ్నైటును వాడుతున్నారు. ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణం, యంత్రాల స్థాపనను కూడా ఆయన చూసారు ఈ ఫ్యాక్టరీ 1965 సెప్టెంబరులో పని ప్రారంభిస్తుంది.

నైవేలీ థెర్మల్ కేంద్ర స్థాపనలో నిమగ్నమైన రష్యానిపుణులు ప్రధానికి అభివందనం చేశారు.

ఒక్కొక్కటీ 50 మెగావాట్లు విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేయగల ఐదు యూనిట్లు దీనిలో ఉన్నాయి. గత ఆగస్టునెలలో రాష్ట్రపతి మొదటియూనిటుకు ప్రారంభోత్సవం చేసారు. మూడవ యూనిట్ అనుకొన్న దానికంటె ఆరు నెలల ముందుగా ఈ నెల 11 వ తేదీన పని ప్రారంభించింది.

హిడిల్ బర్గ్ విశ్వవిద్యాలయానికి భారత ప్రభుత్వం విరాళం

హిడిల్ బర్గ్, జూన్ 13

హిడిల్ బర్గ్ విశ్వవిద్యాలయంలోని దక్షిణ ఆసియా విభాగానికి, భారత ప్రభుత్వం తరపున గౌరవనీయులైన కేంద్ర విద్యాశాఖామాత్యులు ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ సాంస్కృతిక, చారిత్రక, వేదాంత గ్రంథాలను విరాళంగా ఇచ్చారు. ఈ మధ్య ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ పశ్చిమ జర్మనీలో అయిదు రోజులు పాటు పర్యటించారు. ప్రసిద్ధ కవిగా, రచయితగా ఆయన పశ్చిమ జర్మనీ ప్రజల వ్యాదయాన్ని ఎన్నడో చూరగొన్నారు.

ఎవర్స్ హంతకుని ఆచూకీ తెలిపేవారికి బహుమానం

న్యూయార్క్, జూన్ 13 (రాయిటర్)

జాతి విచక్షణ పోరాటంలో నీగ్రో నాయకుడు మెడార్ ఎవర్స్‌ను తుపాకి మూతితో కాల్చి చంపిన హంతకుడ్డి గురించి పరమానం తెలిపినవారికి 10,000 డాలర్లు బహుమానం ఇస్తామని ప్రకటించారు.

సంపూర్ణంగా స్వేతజాతి విద్యార్థులతో నిండిన అలబామా విశ్వవిద్యాలయంలో, ఇద్దరు నీగ్రో విద్యార్థులను ప్రవేశించకుండా గవర్నర్ జార్జివాలెస్ ప్రత్యక్ష ప్రతిఘటనచర్యకు పూనుకున్నారు. అంతలోపల నీగ్రో విద్యార్థులు తమతరగతులలో చేరారు. ఇతర శ్వేతజాతి విద్యార్థులు వారిపట్ల గౌరవంగా ప్రవర్తించారు. శ్రీ ఎవర్స్, వర్ణజాతి ప్రజల సంఘం కార్యదర్శియిటికి తిరిగి వస్తూ యుండగా జేటిఉదయం ఎవరో కాల్చిచంపారు.

అందువల్ల హంతకుడి ఆచూకీ తెలిపినవారికి బహుమతి ప్రకటించారు.

ముసుపల్లెలో గ్రామసహాయక శిబిరం

మెదక్ చూస్ 13.

సికాశివపేట బ్లాకులో నిముసుపల్లె గ్రామంలో గతమాసం 29 నుండి 31 తేదీ వరకు గ్రామ సహాయక శిక్షణ శిబిరం జరిగింది.

ముస్లిమ్ రాజ్యాల కూటమి ఏర్పాటుకు అయూబ్ పథకం

రావల్పిండి జూన్ 13 (పి టి ఐ)

అంతర్జాతీయ వ్యవహారాలలో పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్, ఇరాన్, టర్కీ, దేశాలు ఒక కొత్త కూటమిగా ఏర్పడాలని పాకిస్తాను ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నేడు ప్రతిపాదించారు.

పెషావర్‌లో నిన్నరాత్రి ఒక బహిరంగసభలోమాట్లాడుతూ శ్రీ అయూబ్ అఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, ఇరాన్ విడివిడిగా ఉన్నందున ప్రపంచ వ్యవహారాలలో ఆదేశాలు తమపలుకుబడిని ఉపయోగించ లేక పోతున్నవని అన్నారు. కాని ఆదేశాలుమరింత సన్నిహిత సంబంధాలు ఏర్పరచు కొన్నట్లయితే అంతర్జాతీయ వ్యవహారాలలో వాటిశక్తి అసమాన్యంగా ఉండగలదని అన్నారు.

ఇటువంటి కూటమిలో టర్కీకూడా చేరాలన్నదే తమ కోరిక అని ఆయన అన్నారు.

అఫ్ఘన్ పట్ల ఔదార్యం

గత మార్చినెలలో అఫ్ఘన్ ప్రధాని సర్దార్ దావూద్ స్థానంలో డాక్టర్ మహ్మద్ యూసఫ్ నియమితు లైనప్పటినుండి అఫ్ఘానిస్తాన్‌ను మంచి చేసుకోడానికి యత్నిస్తున్న శ్రీ అయూబ్ మరోసారి తన "సోదరభావాన్ని" ప్రకటించి గతంలో ఒకరినొకరు "అపార్థం" చేసు కొన్నందుకు విచారం వ్యక్తపరచారు.

పరంగల్‌లో ఒకవ్యక్తిపై గుర్తుతెలియని వారిదాడి

గాయాలతో ఆస్పత్రిలో మృతి

వరంగల్, జూన్ 13

గోవిందరాజులు గుట్టలో అజ్ఞాతుల్లా ఉరఫ్ బాబుఅనే వ్యక్తిని ఎవరో ఇద్దరు వ్యక్తులు జూన్ 11నాటి రాత్రికొట్టారు అజ్ఞాతుల్లాను యం. జి. యం ఆస్పత్రిలో చేర్చారు. కాని అతడు గాయాలనుండి కోలుకోలేక మరణించాడు. పోలీసులు దర్యాప్తు సాగిస్తున్నారు. ఇంకా ఎవ్వరిని అరెస్టు చేయలేదు.

అవినీతి నిర్మూలనకు ఉన్నతాధికార సంస్థ

ఏర్పాటుపై కేంద్రప్రభుత్వం పరిశీలన

న్యూఢిల్లీ, జూన్ 13 (యు. ఎన్, ఐ)

ప్రస్తుతం వివిధ శాఖలద్వారా కొనసాగుతున్న అవినీతి నిరోధక చర్యలను కేంద్రీకరించి, కృషిని సమన్వయ పరచే నిమిత్తం ఉన్నతాధికారులతో కూడిన ఒక శాశ్వత సంస్థను నెలకొల్పే ప్రతిపాదనపై గురించి కేంద్రప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడు విశ్వసనీయంగా తెలియ వచ్చింది.

ఇట్టి సంస్థను నెలకొల్ప వలసినదిగా రాజ్యసభ సభ్యుడు శ్రీ కే. సంతానం అధ్యక్షతను ఎనమండుగురు సభ్యులతో ఏర్పాటైన సంఘంపై సూచన చేసింది.

సమైక్య యూరప్ నిర్మాణానికి ఫ్రాన్స్—జర్మన్ సంధినాంది

అమెరికా బ్రిటన్ల ఆక్షేపణలు సమర్థనీయం కావని పారిస్ స్పష్టీకరణ

పారిస్, జూన్ 13 (ఏ పి.)

ఫ్రాన్స్—జర్మనీ సహకార సంధి ఉభయదేశాల పరిధిలోచరిత్రలో నూతనాధ్యాయానికి నాంది ప్రస్తావన పలికింది. సమైక్య యూరప్ అవతరణకు, తద్వారా సుస్థిరమైన ప్రపంచ శాంతికి దోహదం చేయగలదంటూ ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి శ్రీ మారిస్ కోవిడి ముర్విల్ నేడిక్కడ ప్రకటించారు.

ఫ్రాన్స్—జర్మనీ సంధిని అంగీకరించవలసిందిగా కోరుతూ శ్రీ ముర్విల్ ఫ్రాన్స్ నేషనల్ అసెంబ్లీలో ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

ఫ్రాన్స్ పార్లమెంట్‌లో ప్రెసిడెంట్ డిగాల్ అనుయాయులకు మెజారిటీ అంది కాబట్టి ఈ సంధికి ఎట్లాగూ ఉపోదం లభిస్తుంది.

అటు తూర్పు ప్రాంతంలో రష్యా సామ్రాజ్యం, ఇటు పశ్చిమ ప్రాంతంలో సమైక్య స్వతంత్ర యూరప్ మధ్య సమతాన్ని సాధించడానికి జర్మనీ ఫ్రాన్స్‌తో కలిసి ఉండడం అత్యవసరమని ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి అన్నారు

ఫ్రాన్స్—జర్మనీలు సమైక్యం కావాలని 1946 లోనే శ్రీ విన్‌స్టన్ చర్చిల్ స్వయంగా చెప్పారని, ప్రెసిడెంట్ డిగాల్‌ను దానినవసరంగా భావించారని ఈనాడు అమెరికా, బ్రిటన్లు తమ అభిప్రాయాలను మార్చుకొని ఫ్రాన్స్—జర్మన్ సంధికి ఆక్షేపణలు తెలుపుతున్నాయని కూడా ఫ్రాన్స్ మంత్రి అన్నారు.

జోర్డాన్ వాణిజ్య ప్రతినిధివర్గం రాక

న్యూఢిల్లీ, జూన్ 13 (పి. టి. ఐ)

భారత, జోర్డాన్ వాణిజ్య విస్తరణ గురించి చర్చించడానికిగాను జోర్డాన్ వాణిజ్య ప్రతినిధి వర్గం ఒకటి నిన్నఇక్కడికి వచ్చినది.

ఆకాశవాణి

శనివారం 15-6-1963

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6—30* సుప్రభాతం: కార్యక్రమ వివరణ 6—45 భక్తిరంజని(విజయవాడ నుండి కిలే) 6—55 సూక్తి ముక్తావళి 7—00 తెలుగులోవార్తలు 7—15 ప్రస్తుతాంశం 7—20 సంగీత శిక్షణ (విజయవాడనుండి కిలే) 7—30 బృందగానం 7—45 దేశభక్తిపాటలు (హిందీ)8—00 ఆంగ్లమున వార్తలు 8—15 విజయవాడ వలె 9—00* ప్రసార సమాప్తి.

మ॥ 12—30 కార్మికుల కార్యక్రమం 1—00 వనితావాణి (విజయవాడ నుండి కిలే) 1—30 తలత సంగీతం 1-40 హిందీలో వార్తలు 1—50 తెలుగులో వార్తలు 2—00 హైదరాబాద్ బి వలె 2—10 ఉర్దూలోవార్తలు 2—20హైదరాబాద్ బి వలె 2—30* ప్రసార సమాప్తి.

3—30బాలానందం: పిల్లల కార్యక్రమం 4—00 ప్రసార సమాప్తి.

సా॥ 6—00 స్థానికప్రకటనలు, కార్యక్రమ వివరణ 6—05 ప్రాంతీయవార్తలు 6—20నవరస్ ఉర్దూ కార్యక్రమం 7—00 తెలుగులో వార్తలు 7—15ఘజల్7—25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7—30 హైదరాబాద్ బి వలె 7—45 విజయవాడవలె 8—00 ప్రసంగం (ఉర్దూ) 8—10 విరామసంగీతం 9—45 పరిచయ పత్రం 9—00 ఆంగ్లములో వార్తలు 9—15 ఉర్దూలో వార్తలు 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండికిలే) 11—00 ఆంగ్లములోవార్తలు 11—05 వాతావరణ సూచన, ప్రసార సమా

నాలుగవ ప్రణాళికా ప్రాజక్టులకు ఇతోధికంగా రష్యా ఆర్థిక సహాయం

మాస్కోలో చర్చలు జరిపి తిరిగివచ్చిన శ్రీ మనూభాయ్‌షా ఆశాభావం

న్యూఢిల్లీ, జూన్ 18 (పి టి ఐ)

భారత దేశం నాలుగవ ప్రణాళికలో ప్రభుత్వ రంగంలోని వివిధ పథకాలకు రష్యా నుండి ఇతోధికంగా సహాయం లభించగలదని ఆశిస్తున్నట్టు మాస్కోలో చర్చలు జరిపి స్వదేశానికి తిరిగి వచ్చిన శ్రీ మనూభాయ్‌షా నేడిక్కడ అన్నారు.

1964–68 వరకు 5 సంవత్సరాల కాలానికి రష్యాతో వాణిజ్య ఒప్పందంపై సంతకాలుచేసి వచ్చిన శ్రీ షా పైవిధంగా అన్నారు. భవిష్యత్తులో ఉభయదేశాల మధ్య ఆర్థిక సహకారం పెంపొందడానికి వీలుగా నూతన ఒప్పందాన్ని విస్తృత ప్రాతిపదికపై రూపొందించామని శ్రీ షా అన్నారు.

హంగరీ, బల్గేరియా దేశాలతో కూడా సప్తవర్ష వాణిజ్య ఒప్పందాలపై ప్రాథమిక చర్చలు ముగించగా కే, ఈ ఒప్పందాలపై సంతకాలు చేసే నిమిత్తం ఢిల్లీకి రావలసిందిగా ఆ రెండు దేశాల వాణిజ్య మంత్రులను ఆహ్వానించానని ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుతపు పథకాలను, నాలుగవ ప్రణాళికలో చేర్చనున్న వాటికికూడా ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని అధికం చేయవలసిందిగా జకస్లవేకియా భుఇండియా అభ్యర్థించిందనీ, జక్ ప్రభుత్వాధికారులు అందుకు సుముఖంగా ఉన్నారనీ శ్రీ షా వివరించారు.

ప్రభుత్వ రంగంలో చెలకొల్పనున్న అల్యూమినియం ఫ్యాక్టరీకి రుణ సహాయం చేసేవిషయం హంగరీ పరిశీలిస్తున్నదనీ, ఉభయదేశాల నిపుణులు ఈ విషయమై తుది పరిశీలన జరుపుతారనీ ఆయన వివరించారు.

ఇండియా రష్యాలమధ్య ప్రస్తుత వాణిజ్య పరిమితి 50 కోట్లూపాయలు కాగా నూతన ఒప్పందంవల్ల 1966 నాటికి 105 కోట్లకు పెరగగలదనిఆయన వివరించారు.

ఉమ్మడిమార్కెట్‌లోసత్వం చర్చలకు విజ్ఞప్తి

సమగ్రమైన వాణిజ్య నిర్బంధం కుదుర్చుకోనే నిమిత్తం సత్వరమే ఉమ్మడి మార్కెటు రాజ్యాలు చర్చలు ప్రారంభించాలని ఇండియా యూరప్ ఉమ్మడి మార్కెట్ కమిషన్‌కు ప్రతిపాదించినట్టు శ్రీ షా పేర్కొన్నారు.

ఉమ్మడి మార్కెటు రాజ్యాలు లోగడ అంగీకరించిన షరతులప్రాతిపదికపై సుంకర పాతంగా 12 వస్తువులు, స్వల్ప సుంకంపై మరిఆరు ఉత్పత్తి చేసిన వస్తువుల విషయమై ఒప్పందానికి చర్చలు జరగాలని ఇండియా కోరింది. ఈ విషయమై తాను జరిపిన చర్చలలో ఉమ్మడి మార్కెట్ వర్గాలవారు సుముఖతనే వ్యక్తపరిచినట్టు ఆయన అన్నారు.

భారతీయ శిల్పాలపై మద్రాసులో అధ్యయన శిబిరం

న్యూఢిల్లీ, జూన్ 13

కేంద్ర ప్రభుత్వ వైజ్ఞానిక పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ 1968 సెప్టెంబర్ మాసంలో రెండు నెలలపాటు మద్రాసులో భారతీయ శిల్పాలు అనే విషయంపై అధ్యయనం నిమిత్తం ఒక శిబిరం ఏర్పాటు చేస్తున్నది. భారతీయ శిల్పాలకు, వాటి ప్రదర్శనకు సంబంధించిన వివిధ అంశాలను గురించి తీవ్ర అధ్యయనం కొనసాగించటానికి అవకాశం కల్పించడానికే ఈ శిబిరం ఏర్పాటు చేయబడుతోంది.

ఈ శిబిరంలో పాల్గొనే ప్రతి ఒక్కరూ కూడా ఒకటి, రెండు వ్యాసాలు చదవవలసి వుంటుంది. వ్యాసపఠనం అనంతరం చర్చలు జరుగుతాయి. మ్యూజియంలకు సంబంధించిన శాస్త్రంలో విద్వాంసులైన కొంతమంది నిపుణులతో సహా మొత్తం 30 మందిని ఈ శిబిరానికి ఆహ్వానిస్తున్నారు. ప్రపంచ విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ శాఖకు మ్యూజియం విభాగం మాజీ అధిపతి, ప్రస్తుతం న్యూఢిల్లీలోని జాతీయ మ్యూజియం డైరెక్టరులయిన డాక్టర్ శ్రీమతి గ్రేస్ మోర్లే ఈ శిబిరానికి హాజరవుతారు. మరి కొంతమంది సుప్రసిద్ధ విద్వాంసులనుకూడా ఈ శిబిరానికి ఆహ్వానించడం జరుగుతుంది.

అలహాబాద్‌లో రఘువీర అస్థి నిమజ్జనం

అలహాబాద్, జూన్ 13 (పి టి,ఐ)

దివంగత రఘువీర చితిభస్మం ఆయన పుత్రుడు డాక్టర్ లోకేశ్ ఢిల్లీ నుండి నిన్న యిక్కడికి తీసుకొనివచ్చారు.

నేటిఉదయం వేదమంత్రోక్తంగా రఘువీర అస్థికలు పవిత్రసంగంలో కలిపారు భారతీయ జనసంఘం సభ్యులు తమ నాయకుడికి శ్రద్ధాంజలి సమర్పించారు.

ఉద్యోగం కోసం ముఖ్యమంత్రినంతకం ఫోర్జరీ

మేజిస్ట్రేటు కోర్టులో విచారణ

సమాప్తి: తీర్పు వాయిదా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 13

స్పెషల్ కల్చరర్ రిక్రెడ్, శిక్షణా పథకంలో ఉద్యోగం సంపాదించటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.సంజీవ రెడ్డి సంతకమును ఫోర్జరీ చేసినట్టు ఒక యువకునిపైన నేరారోపణ చేసిన కేసును శ్రీ వి. యాదగిరిరావు, మూడవ సిటీ మేజిస్ట్రేటు నిన్నటి దినం ముగించారు.

ప్రాసిక్యూషన్ సాక్షుల విచారణ నిన్న పూర్తిఅయింది.

వాసిక్యూషన్ వాదనం

పి.వి. మహేశ్వరరావు, ప్రేంసాగర్ జూనియర్ హైకోర్టు వద్ద నివసిస్తున్నాడు. ఆయన ఏప్రిల్ 18వ తేదీనాడు ఉద్యోగం కోసం, ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ శ్రీ కమలామనోహర్‌రావును, రాష్ట్రముఖ్యమంత్రి సిఫారసు చేస్తూ వ్రాసినట్టున్న ఉత్తరంతో కలుసుకున్నాడు.

గ్రీన్ లాండ్స్‌లో వున్న రాష్ట్ర ముఖ్యమంత్రి అధికార నివాస భవనంలో పనిచేస్తున్న జట్లర్ యొక్క అల్లుడు కావటంచేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వద్దనుండి సిఫారసు ఉత్తరం తెచ్చుకోలిగినట్లు మహేశ్వర్ శ్రీ కమలా మనోహర్‌రావుకు చెప్పాడని ఆరోపణ చేశారు.

శ్రీ కమలా మనోహరరావు, యీ ఉత్తరాన్ని గురించి అసమానపడి, దానిని ముఖ్యమంత్రి కార్యదర్శికి పంపారు. అది పోర్జరీ ఉత్తరం అయినందువల్ల, కార్యదర్శి దానిని వెంటనే పోలీసు శాఖవారికి పంపారు.

పోలీసులు జరిపిన విచారణలో మహేశ్వర్ గ్రీన్‌లాండ్‌లో పనిచేస్తున్న జట్లర్ అల్లుడు కాదని తెలిసింది.

శ్రీ లచ్చయ్య పి.ఎ. ప్రాసిక్యూషన్ విచారణ జరిపారు.

ముద్దాయి తానే స్వయంగా వాదించాడు.

మూడవ సిటీ మేజిస్ట్రేట్ శ్రీ వి.ఎ. యాదగిరిరావు ఈ కేసులో తీర్పును వాయిదా వేశారు.

రైల్వేలలో సహకార కాంటీన్లు

న్యూఢిల్లీ, జూన్ 13

రైల్వేలు, తంతి తపాలా శాఖల అధ్వర్యంక్రింద గల సహకార సంఘాల నిర్వహణపై సమీక్షజరిపే నిమిత్తం కేంద్ర సమాజాభివృద్ధి, సహకార వ్యవహారాల మంత్రిత్వశాఖ నియమించిన పరిశీలన బృందం కంట్రాక్టర్లు నిర్వహిస్తున్న కాంటీన్లతోసహా అన్ని రకాల కాంటీన్లను సహకార సంఘాలుగా మార్చాలని సిఫార్సు చేసింది. వచ్చే మూడు సంవత్సరాలలో ఈ కాంటీన్లను సహకార పద్ధతులపై ఏర్పాటు చెయ్యడానికిగాను ఈ పరిశీలన బృందం ఒక దశల వారీ కార్యక్రమాన్ని సిఫార్సుచేసింది.

తాజాగా అందిన సంఖ్యా వివరాలను బట్టి రైల్వేలలో సుమారు 280 కాంటీన్లు నిర్వహింపబడుతున్నాయని తెలుస్తున్నది. వీటిలో 12 కాంటీన్లు రైల్వే శాఖ ద్వారా నిర్వహించబడుతున్నవి. 49 వాడకందారుల సహకారసంఘాలు నిర్వహిస్తున్నవి. 169 కాంటీన్లు రైల్వే సిబ్బందితో కూడిన కాంటీన్ సంఘాలు నిర్వహిస్తున్నవి. మిగతా 9 కాంటీన్లు కాంట్రాక్టర్లు నిర్వహిస్తున్నవి. ప్రస్తుత విధానానికి అనుగుణంగా మామూలు వాడకందారుల సరుకులలో వ్యాపారం చెయ్యడానికి ఈ కాంటీన్లకు ప్రోత్సాహం కల్పించబడుతోంది.

రైల్వే సర్వీసులకు ఈ కాంటీన్లకు అవసరమయ్యే ఫర్నిచరు, పాత్ర సామగ్రులు ఇస్తుంది. ఇంతేకాక ఈ కాంటీన్లు ఏర్పాటు చేసుకోడానికి వసతి, ఉచితంగా విద్యుచ్ఛక్తి, నీటిసరఫరా సౌకర్యాలు కల్పించబడుతున్నాయి. నిర్వహణ మూలధనం నిమిత్తం నీటికి అప్పులు కూడా మంజూరు చేస్తున్నారు.

ఉస్మానియా యూనివర్శిటీ: బి. ఇ. ఐ. పరీక్షా ఫలితాలు

The following is the provisional list of successful candidates who appeared for the B.E.I (Integrated) Examination of the Osmania University held in March 1963:

THE FOLLOWING HAVE PASSED.

Roll Nos: 25 26 27 29 35 44 52 72.
105 15 76 80 83 85 87 88 90 91 93 95 96.
202 03 04 06 11 12 16 18 19 20 21 22 23 24 27 29 31 32 41 50 54 60 61 62 68 70 73 74 78 79 82 84 85 86 90 96 98 99.
300 02 05 09 38 44 46 55 63 72 74 75 79 81 84 85 88 89 90 92 93 94 96 99.
400 01 02 03 08 09 11 19 23 29 32 52 58 60 61 83 85 86 88 90 91.
502 10 11 14 17 22 26 29 35 39 43 45 49 57 58 59 60 63 64 69 72 77

The following have completed the examination:

Roll Nos: 152 57 59 60 61 64 65 66 67 68 70 72 73 75.
313 14 15 18 19 20 21 22 23 24 25 26 27 28 29 30 31.
611 13 15 18 19 21 23 24 26 27 28 29 31 32 33 36 37 39 41 42 43 44 45 46 47 48 50 52 53 54 55 56 57 58 59 60 61 62 63 64 65 66 67 68 69

Failed In Subjects

The following candidates who have failed in subject(s) as mentioned against their Roll Nos. are permitted to proceed to the next higher class, but they shall not be allowed to appear at the next higher examination unless they pass in the subject(s) in which they have failed now:—

Roll Nos: 1 English & Chemistry Theory; 2 Physics Th. & Chem. Pr.; 3 Maths. I & Physics Th.; 5 Chem. Th.; 13 English & Chem. Th.; 14 Chem. Th.; 32 Physics Th. & Chem. Pr.; 34 Chem. Th.; 36 English; 43 Chem. Th. & Pr. 46 English; 48 Bldg. Constn. & Drawing and Chem. Th. 49 Bldg. Constn. & Drawing; 50 English; 64 English & Maths. I; 71 English 78 Chem. Th.; 113 Geometrical Drawing; 177 Chem. Th.; 178 Physics Th. & Pr.; 179 Physics Th. 182 Chem. Th.; 189 Physics Th. & Pr.; 192 Physics Th.; 197 Maths. I & II; 198 Physics Th.; 201 Physics Th. & Bldg. Construction & Drawing. 205 Physics Th. & Pr.; 207 Physics Th.; 210 Maths. II; 214 Physics Th. 217 Physics Th. & Chem. Th. 226 Physics Th. 234 Bldg. Constn. & Drawing; 235 Maths. II; 236 Physics Theory 237 Physics Theory 239 Physics Theory & Engineering Materials; 244 English; 251 Engg. Materials & Chem. Pr. 253 Physics Th. & Chem. Th. 255 Physics Pr. 257 Physics Pr. & Workshop Practice; 259 Maths. II & Physics Pr. 265 Maths. II & Physics Th. 266 Maths. II & Physics Pr. 267 Maths. II; 272 English & Chem. Th.; 275 Maths. II 276 Physics Pr. 280 Physics Th. & Chem. Th. 281 Maths. II; 283 Maths. II & Engg. Materials. 289 Engg. Materials; 291 Maths. II & Physics Th. 294 Maths II & Engg. Materials 295 Physics Th. 297 Maths II & Physics Th. 303 Physics Th. & Pr. 304 Maths. II; 339 Physics Pr. 340 Physics Th. 341 English; 347 English & Physics Pr. 348 Physics Th. & Maths I; 350 Physics Th. 365 Maths II; 369 Maths II & Physics Th. 371 Maths I & Physics Th. 377 Physics Th. 378 English 380 Physics Th. & Chem. Pr. 382 Physics Th. 391 Physics Th. & Chem. Th. 395 Geometrical Drawing. 397 Physics Th. 398 Chemistry Pr. 404 Physics Th. 405 Physics Th. 407 Maths I & Physics Th. 410 Physics Th. 412 Geometrical Drawg. 414 Physics Th. & Pr. 416 Maths. II & Physics Th. 424 Physics Th. Engg. Materials. 426 Physics Pr. 427 Maths. II & Physics Th. 428 Physics Th. 430 Physics Th. 431 Chem. Pr. 433 Physics Pr. 435 Maths. I & Chem. Pr. 436 Geometrical Drawg. & Physics Pr. 438 English & Physics Th. 440 Physics Th. 445 Maths I & Physics Th. 446 Chem. Th. & Chem. Pr 449 Physics Th. 451 Physics Th. 453 Physics Th. & Pr. 455 Physics Th. 457 Physics Th. & Engg. Materials. 459 Maths. I & Physics Th. 463 Physics Th. 464 English 466 Physics Th. 470 Physics Th. & Engg. Materials. 473 Physics Th. 474 Physics Th. 475 Physics Th. 476 Physics Th. & Chem. Th. 477 Physics Th. & Chem. Th. 480 English & Physics Th. 487 Physics Th. & Pr. 492 Physics Th. 493 Physics Th. 495 Physics Th. 496 Physics Th. 501 Maths I 506 Physics Th. & Engg. materials. 507 Physics Th. 508 Maths. I 509 Physics Th. 513 Physics Th. 519 Engg. Materials 520 Physics Th. 521 Physics Th. & Bldg. Constn. & Drawing. 524 Physics Th. 527 Bldg. Constn. & Drawg. & Engg. Materials. 528 Bldg. Constn. & Drawing 513 English 534 English & Maths. II 538 English & Maths. I 544 Engg. Materials & Physics Pr. 548 Geometrical Drawg. 552 English & Maths II 553 English & Physics Th. 556 Physics Pr. 561 English & Maths. II 562 English 565 English & Engg. Materials 567 Geometrical Drawg. 568 Geometrical Drawg. 571 Maths. II & Geo. Drawg. 574 English 575 English & Maths. I 579 Physics Th. 581 Engg. Materials.

B.E.I. (4 Years)

The following is the provisional list of successful candidates:

FOLLOWING HAVE PASSED:

Roll Nos: 1610 11 12 15 17 19 22 23 24 25 26 28 29 31 32 35 37 38 39 40 41 42 45 48 49 50 53 56 57 58 60 63 92 93

Completed

Following have completed the examination:

Roll Nos. 1666 67 68 69 70 71 72 73 74 75 76 77 78 79 80 81 82 83 84 85 86 87 88 89 90 91 96 97 98 99.
1700 01 02 03 04 05 06 07 08 09 10 11 12 13 14 15.

టెలిఫోన్ ద్వారా ప్రజలకు సమాచారం

ఆంధ్రభూమి(ప్రతినిధి)

హైదరాబాద్ జూన్ 13

నగరంలోని ప్రజలు కాలమానం పట్ల అంతఎక్కువగా అప్రమత్తులుగాఉంటున్నట్టు శంకకలుగుతున్నది. టెలిఫోన్ ఎక్స్ఛేంజీలోని ప్రత్యేక సంఖ్య 174 కు టెలిఫోన్ వినియోగదార్లు విశేషంగా చేస్తున్నకాల్స్ ఇప్రకారం ఇది నిజమనే మోనవినిపిస్తుంది

నగర టెలిఫోన్ ఎక్స్ఛేంజీలో బాదాపు పన్నెండు ప్రత్యేక సర్వీసులు పనిచేస్తున్నాయి. ఇంగ్లండు, వెస్ట్ ఇండీస్ వధ్య జరుగుతున్న క్రికెట్ స్కోరు వివరాలనులందించుటలో తెల్లవారు జాము ఐదింకి బయలు దేరటానికి "మేలుకొలుపు" పాడటం వరకు, వినియోగదార్ల అవసరాలనన్నిటిని ఈఎక్స్ఛేంజిలోని వివిధ ప్రత్యేకశాఖలు నిర్వహిస్తున్నాయి.

8 లక్షల మంది విద్యార్థులకు ఎన్.సి.సి. శిక్షణ

వచ్చేనెల నుండి దేశవ్యాప్తంగా వివిధ సంస్థలలో ప్రారంభం

బొంబాయి, జూన్ 18 (పి టి ఐ)

వచ్చే జూలై నుండి భారత విశ్వ విద్యాలయాల్లో అమలు జరిపే నిర్బంధ జాతీయ విద్యార్థి శిక్షణా పథకం క్రింద ఎనిమిది లక్షల మంది విశ్వ విద్యాలయ విద్యార్థులకు శిక్షణ లభించ నున్నదని ఎన్ సి సి డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ నేడిక్కడ తెలియ జేశారు.

ఇక్కడ పర్యాటనైన ఎన్. సి. సి. అధికార్ల శాఖకు ప్రీ-కమీషన్ శిక్షణా కేంద్రంలోని నూటముప్పై ఎనిమిది మంది శిక్షణ పొందుతున్న విశ్వ విద్యాలయ అధ్యాపకులను ఉద్దేశించి మేజర్ జనరల్ సింగ్ ప్రసంగిస్తూ, ఈ పథకం దేశంలోని యువకులందరూ దృఢ విశ్వాసం, శీలం, క్రమశిక్షణ, కర్తవ్య నిర్వహణా శాఖాలతో తమ తమ జీవితాలను పటిష్టం చేసుకొటానికి అవకాశం కల్పించ గలదని అభిప్రాయపడ్డారు. సంపన్నమైన దేహదారుఢ్యంతో కూడిన మనోపరిణతి, యువకుని ఉత్తమ పౌరునిగా తీర్చిదిద్దుతుంది అని జనరల్ సింగ్ అన్నారు.

వారికి అందజేసిన సైనిక శిక్షణ, వారి జీవితాలలో నూతన అధ్యాయాన్ని ప్రారంభించి, భవిష్యత్తును ధైర్యంతో సుదృఢసంకల్పంతోను ఎదుర్కొనేలా చెయగలదని శ్రీ సింగ్ పేర్కొన్నారు.

ఈ నిర్బంధ పనాయక దళం జాతీయ విద్యార్థి శిక్షణా పథకంక్రింద శాఖలలో సహా దాదాపు ఇరవైఅయిదు లక్షల మంది విద్యార్థులకు శిక్షణ లభిస్తుందని కూడా మేజర్ జనరల్ సింగ్ ప్రకటించారు, ఇందులో శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులు ఈ పనిని నిర్వహించ వలసి ఉంటుంది. కాబట్టి స్వల్పమైన ప్రతిఫలాలకు అంతిమంగా ఉండి సంఘ సేవే ప్రతిఫలంగా భావించి కృషిచేయాలని ఆయన వారికి హితవు చెప్పారు.

ప్రారంభంలో ఆయన శిక్షణా తరగతులను పరిశీలించారు. శిక్షణా శిబిరాన్ని కూడా చుట్టి చూశారు, ఇందులో శిక్షణ పొందేనిమిత్తం, విదేశాలనుండి తొంబై ముగ్గురు, బ్రిస్బేనుండినలభై అయిదుగురు పాల్గొంటున్నారు, దీనికి బ్రిగేడియర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ మే మొదటి వారంలో ప్రారంభోత్సవం జరిపారు.

ఎవర్స్ హత్యతో నీగ్రోలలో కోపోద్రిక్తత

జాక్సన్, జూన్ 13 (రాయిటర్)

మిసిసిపీజాతి వివక్షత నిర్మూలనోద్యమ నాయకుడు మెడ్గార్ ఎవర్స్ హత్యతో నీగ్రోలలో ఆగ్రహావేశాలు తీవ్రంగా చెలరేగాయి.

జాతి వివక్షత మోతీభవించిన ఈ రాష్ట్ర రాజధానిలో తిరిగి సంఘర్షణలు సంభవిస్తాయేమని ఆందోళన చెందుతున్నారు.

ఎవర్స్ హంతకుని పట్టుకోవడానికి అన్వేషణ సాగుతుండగా నేరస్థులలో ప్రదర్శనలు జరిపిన 146 మంది నీగ్రోలను గవర్నరాత్రి జైలులో పెట్టారు.

జాక్సన్ స్టేట్ కాలేజి ఐదు అంతస్తుల భవనంపై నుండి కింద పోనున్న పోలీసు అధికారిపై నిన్న సీసాలు విసిరివేసారు.

పారిపోయేవారికై వారు సాగిస్తున్న నీగ్రోలు ఈ హత్యవల్ల ఉద్రేకితులు కావచ్చునని, దేశవ్యాప్తంగా వారి ఉద్యమం తీవ్రరూపం ధరించవచ్చునని కూడా భావిస్తున్నారు.

ఎవర్స్ హత్యవల్ల ఇరువర్గాలలోనూ అతివాదులప్రాబల్యం హెచ్చువచ్చని ఉద్యమంలోని పలువురు ప్రముఖులు విద్యసిస్తున్నారు.

ప్రపంచ ప్రజలలో అమెరికాకు మరింత కళంకం కలిగించే హింసాత్మక చర్యలు సంభవించే ప్రమాదం ఉన్నదని హెచ్చరిస్తూ రెవరెండ్ థార్లెస్ జాన్స్ కెన్నెడీకి తంతి పంపారు.

సమితికి సభ్యరాజ్యాల విరాళాల సమస్య

ఆసియా ఫ్రికా రాజ్యాల రాజీ తీర్మానం

ఐక్యరాజ్యసమితి, జూన్ 13 (రాయిటర్)

ఐక్యరాజ్య సమితి ఆర్థికదుస్థితి తక్షణ పరిష్కారానికై సమర్పించనున్న ముసాయిదా తీర్మానాల విషయంలో ఆసియా ఆఫ్రికా రాజ్యాల ప్రతినిధుల మధ్య గత రాత్రి అంగీకారం కుదిరినట్లు అభిజ్ఞ వర్గాల వారు అన్నారు.

శాంతి సంస్థాపనకై సమితి నిర్వహించే కార్యక్రమాలపాలు వ్యయంలో అభివృద్ధి చెందిన దేశాలు ఎక్కువ వాటా భరించాలని ఈ ప్రతిపాదనలలో పేర్కొన్నట్టు ఈ వర్గాల వారు అన్నారు.

నగరంలో మరి ఐదు టెలిఫోన ఎక్స్ఛేంజీలు

(1వ పేజీ తరువాయి)

దృష్ట్యా ఈ పథకాలను పూర్తి చేయటానికి కొంత వ్యవధి పట్టవచ్చునని కూడా ఆయన తెలియజేశారు. అయితే వర్తమాన సంవత్సరం ముగిసేలోగా నగరం నుండిబయటిప్రాంతాలకు పోయే ట్రంక్ కాల్స్ తగినంత ఏర్పాటు జరగవచ్చునని ఆయన ఆశించారు.

ప్రజా సౌకర్యార్థం ప్రత్యేక సర్వీసులలో కూడా కొద్దిగా అదనపు ఏర్పాట్లు జరిగినట్టు ఆయన పేర్కొన్నారు. అగ్నిమాపకదళం (101) తంతి శోగట్టా సర్వీస్ (188) ఉదయం అలారం సర్వీసు (178) తెలుగులో కాలమానం చెప్పే సర్వీసు (175) ఈ అదనపు ఏర్పాట్లలో కొన్ని వీటివలన హైదరాబాదు చెలిఫోన్ ప్రాంతం దేశంలోని అన్ని ఇతర ప్రాంతాలతో సమానస్థాయిలోకి రాగలిగింది.

ప్రత్యేక సర్వీసులపై అధికమవుతున్న ప్రజావసరాలను గుర్తించి వందమంది స్త్రీ ఆపరేటర్లను ఇటీవల క్రొత్తగా నియమించినట్టు కూడా శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

ట్రంక్ శోగట్టా విభాగం ఇతర ప్రాంతాలకు తంతి పంపటానికి సహాయం చేయటంతోపాటు నగరం నుండి ఇతర ప్రాంతాలకు పంపే ట్రంక్ కాల్సులను గురించిన సమాచారాన్ని కూడా అందజేస్తుంది.

అని శ్రీ రెడ్డి తెలియపరచారు.

టెలిఫోన్ ఎక్స్ఛేంజిలలో ఆపరేటర్లుగా పనిచేయటానికి స్త్రీలనే నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు శ్రీ రెడ్డి వెల్లడించారు. ట్రంక్, ఇతర ప్రత్యేక విభాగాలలో 75 శాతం కన్న అధికం స్త్రీలే పనిచేస్తున్నారని, మహిళా సిబ్బందికి అవసరమైన అన్ని వసతులు ఎక్స్ఛేంజి భవనాలలో ఏర్పాటు చేయటం జరిగిందని ఆయన వివరించారు.

టెలిఫోన్ బిల్లులవిషయంలో కూడా కొంత వెసులుబాటు జరుగుతుందని ఆయన అన్నారు. వచ్చే అక్టోబర్ లేదా నవంబరు నాటికి వచ్చే క్రొత్తడైరెక్టరీలో దీనికి తగిన కొన్ని వివరాలు ఉండగల పని ఈ అంశంలో వాడకందారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ పత్రికా విలేకరుల సమావేశానికి డివిజనల్ ఇంజనీర్ (ఇంటర్నల్) శ్రీ ఏ. వి. రాయుడు, నివిజనల్ ఇంజనీర్ (ఫోన్లు) శ్రీ రఘునందన్, ఇతర అధికార్లు కూడా విచ్చేశారు.

అనంతరం, ఆ ప్రాంతీయ మేజరు విలేఖరులను ఎక్స్ఛేంజీలోని వివిధ విభాగాలను చూపించారు.

ఎలిజబెత్ అభిభాషణ

(1వ పేజీ తరువాయి)

వైవిధ్యాలను కానరానీయరాదనే వైఖరినీ వారు ప్రదర్శించారు.

"అప్పుడు అది కొత్త, కానీ అది కామన్ వెల్త్‌కు స్ఫూర్తం ఏర్పరచింది.

ఈ నూతన వ్యవస్థలో ఇండియాది ముఖ్యమైన పాత్ర. దీన అవిచ్ఛిన్నతలోనూ పంచ వ్యాప్తంగా అవగాహనాభివృద్ధిలోనూ ఇండియా ప్రముఖ పాత్ర వహించవలసి ఉన్నది."

రాష్ట్రపతికి జోహార్లు సమర్పిస్తూ రాణి ఇలా అన్నారు.

వ్యక్తిగతంగా మీరు అందజేసినది అమూల్యం. మీరు పండితులు తత్వవేత్తలు, రచయితలు ప్రాచ్యరాజ్యాల వారి భావ పరిపుష్టిని మీ రచనల ద్వారా పశ్చిమరాజ్యాలవారు అర్థంచేసుకుని ఆనందించారు.

"నేడు మీదేశం ఆర్థికాభివృద్ధి, ఆత్మరక్షణ అనే మహత్తర కర్తవ్యశాఖారాన్ని వహిస్తున్నది. ప్రస్తుతం పర్యదిన ప్రమాదాలు సవాళ్ళనూ ప్రతిఘటించడంలో మీకు కొంతవరకూ తోడ్పడగలుగుతున్నందుకు బ్రిటిష్ ప్రజలు ఆనందిస్తున్నారు."

ఈ ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్రపతి "భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడం మానవజాతి చరిత్రలో ప్రముఖ పామరస్య సాధన చర్యలలో ఒకటి.

కెనడా చిత్రకళప్రదర్శనకులండన్‌లో బ్రిటిష్ రాణి సమక్షాన భారత రాష్ట్రపతి ప్రారంభోత్సవం జరపడం కామన్ వెల్త్ సహకార భావానికి దక్కని కార్కాణమనీ ఆనందకరమైనదనీ లండన్‌లోని కెనడా హైకమిషనర్ అన్నారు. విదేశాలలో కెనడా చిత్రకళ ప్రదర్శన ఏర్పాటు చేయడం ఇదే ప్రథమం.

కామన్ వెల్త్ ఇన్‌స్టిట్యూట్ కు రాగానే రాష్ట్రపతి. రాణి, నూరేళ్ళ బాటి దుస్తులు ధరించిన సైనిక వందనాన్ని స్వీకరించారు.

బ్రిటిష్ రాణి పొట్టి చేతుల లేత ఆకుపచ్చటి సిల్కు ప్రాక్ ధరించింది.

రాష్ట్రపతిబూడిదరంగు లాంగ్‌కోటు అదే రంగు లాగూ ధరించారు

భారత డిప్యూటీ హైకమిషనర్ కుమార్తె కుమారి గీతా కేవల్‌సింగ్ రాష్ట్రపతి మెడలో పూలదండ వేసినప్పుడు హర్ష ధ్వానాలు చేసారు.

రాష్ట్రపతి మేడలో ఆమె పూలదండ వేయగానే ఆయన ధన్యవాదాలు తెలిపి, మందహాసంతో తిరిగి దానిని ఆమె భుజాలపై ఉంచారు.

శాన్స్ విందు

బ్రిటిష్ కామన్ వెల్త్–వ్యవహారాల మంత్రి శ్రీ డంకన్ శాన్స్ రాష్ట్రపతికి విందు చేసారు.

మార్ల్‌బరిహౌస్‌లోఈ విందు జరిగింది

బ్రిటిష్ విదేశాంగమంత్రిలార్డ్‌హోమ్, లార్డ్ బిల్‌హార్నే మంత్రి శ్రీ జి.రిప్సన్ విద్యామంత్రి సర్ ఎడ్వర్డ్ బాయ్‌కాట్ ప్రభృతులు ఈ విందుకు హాజరైనారు.

లండన్‌లోని కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇండియా, పాకిస్తాన్, సింహళం, ఘనా, నులయా, సైప్రస్, జమైకా:ట్రినిడాడ్,టోబాగో,ఉగాండా రోడేషియా, వ్యాపాలాండ్ సమాఖ్య హైకమీషనర్లు కూడా ఈ విందుకు హాజరైనారు.

సెయింట్ జేమ్స్ భవనంలో సింహాసనం గల గదిలో లనడన్ కౌంట్ కౌన్సిల్ వెస్ట్ మినిస్టర్ సిటీప్రతినిధివర్గాలురాష్ట్రపతిని కలిసారు.

భారత హైకమీషనర్, ఇతరపర్యటన సభ్యులూ కూడా ఆయనవెంటఉన్నారు

ప్రభుత్వ విధానాలలో మార్పే పి.యస్.పి అభిమతం: శ్రీ యస్. యమ్. జోషి ప్రకటన

బొంబాయి, జూన్ 13 (పి.టి.ఐ)

అధికార పదవికి ప్రాకులాడటం కన్నా, ప్రభుత్వ విధానాలలో పరిణామం తీసుకురావటమే ఇకనుండి తనపార్టీ ధ్యేయానే చర్యలలో లక్ష్యంగా ఉండగలదని ప్రజా సోషలిస్టు పార్టీ క్రొత్త అధ్యక్షుడు శ్రీ ఎస్.ఎమ్.జోషి నేడిక్కడ ఒక పత్రికా విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.

ప్రభుత్వం మొండిపట్టుదల కారణంగా భగ్నమైన మోహాలా "సముఖాత్మక సహకార"పట్ల సభ్యులలో కలిగిన వ్యతిరేకతవల్ల పార్టీ నాయకత్వంలో ఈ మార్పుకలిగిందని ఆయన తెలుపుతూ, "ప్రజానీకంలో వైరాగ్యం కలిగించటానికి కారణం అపుతున్న ప్రభుత్వ విధానాలవట్ల సర్వత్రా వ్యాప్తంగా ఉత్తేజిని తీసుకురావడమే మా ధ్యేయం అని అన్నారు.

ప్రజాస్వామ్యకలోలంద్వారా పి.ఎస్.పి సర్వవాప్తమైన ఒత్తిడిని తీసుకురాగలుగుతుంది శ్రీ జోషి అన్నారు "ఈ ఉద్దేశించిన కలోలాన్ని నేను సత్యాగ్రహం అని అభివర్ణిస్తాను. కాని మేము చట్టాన్నిమాత్రం ఉల్లంఘించము" అని ఆయనఅన్నారు.

ఈ కలోలంపై పని ప్రారంభించటానికి మూడునాలుగు నెలలు పట్టుతుంది. ఇదంతా ఎక్కువగా ఊరేగింపులద్వారా రూపంలో ఉండి చక్కెర సమస్య అధిక సంఖ్యలో సభ్యులుగల మంత్రి మండలి వంటి సమస్యలపై ప్రభుత్వదృష్టి కేంద్రీకరించేటట్లు చేస్తుందిఅనిఆయనఅన్నారు.

నెహ్రూ ప్రభుత్వం రాజీనామా చేయాలని తమ పార్టీ చేస్తున్న ఐత్తిడి అధికార గ్రహణానికి పార్టీ చూపిస్తున్న "ఆసాపక్తి"ని పరిదంగా సమన్వయం చేయగలరని శ్రీ జోషిని ప్రశ్నించగా, ఆయన ఇలా సమాధానం చెప్పారు. "నెహ్రూ ప్రభుత్వం రాజీనామా చేసినప్పుడు నేను నా సమాధానం ఇస్తాను"

నెహ్రూ ప్రభుత్వం రాజీనామా చేయాలన్న కోరికకు, ప్రస్తుతం తాత్కాలికంలో ఉన్న జాతీయ సమన్వయలపై పి.ఎస్.పి. సడపాలనుకున్న పోరాటంతో ఏ మాత్రం పొత్తులేదు. జాతి రక్షణలో, దేశం ప్రాదేశిక సమగ్రతను సరిరక్షించటంలో విఫలమైన కారణం దృష్ట్యా ఇది రాజీనామా చేయాలని కోరటం జరుగుతున్నది.

ఆంధ్ర హెరాల్డ్ కేసు:

"నిందితుని ఆరోపణలు నిరాధారం"

తారాపూర్ వాలా రాజ్యాలం

హైదరాబాద్, జూన్ 13 (ఎ ఎన్.ఎస్)

ఆంధ్రహెరాల్డ్ ఇంగ్లీషు

ప్రత్యామ్నాయం సూచించకుండా సోషలిజాన్ని వ్యతిరేకించడం విడ్డూరం

మద్రాస్ సభలో స్వతంత్ర పార్టీ వైఖరిపై శ్రీ నెహ్రూ ఖండన

అగ్రశ్రేణి పెట్టుబడిదేశం అమెరికాలోనే సామాజిక కంట్రోళ్లు ఇండియా కన్న అధికమని వివరణ

మద్రాసు జూన్ 13 (పి టి ఐ)

ఈ అధునిక కాలంలో కొంత మంది సమర్థవంతమైన ప్రత్యామ్నాయ మేదీ చూపకుండానే సోషలిజాన్ని ప్లాంగ్ను చేయడం దూరంగా ఉన్నదని ప్రధాని అన్నారు.

నిన్న సాయంకాలం బొరసమాజేశంలో మాట్లాడుతూ ప్రధాని స్వతంత్రపార్టీ విదేశాంగ విధానాన్ని, తటస్థ విధానాన్ని ఆంతరంగిక విధానాన్ని, సోషలిస్టు వ్యవస్థాపనమాజాన్ని జాతీయ ప్లానింగ్‌ను ఒకేమిటి ప్రతిదాన్ని వ్యతిరేకిస్తున్నదని అంటూ తీవ్రంగా విమర్శించారు.

ప్రభుత్వం పీలైనంత తక్కువ పని చేయాలి, అన్నీ ప్రైవేట్ రంగానికే వదలేసి అంతా వాగుపడుతుందని ఆశించాలన్న విధానంతప్ప ఈ పార్టీ ఇంకే విధానాన్ని బలపరుస్తుందో తమకు అర్థం కావడంలేదని శ్రీ నెహ్రూ అన్నారు. "ఇది చాలా హానికరమైన, దుష్టమైన సిద్ధాంతం" అని ఆయన అన్నారు.

అమెరికాలో ఉదాహరణ

ప్రపంచంలోకెల్లా పెద్దపెట్టుబడి దారి దేశమైన అమెరికాలో కూడా సామాజిక కంట్రోల్ రోజురోజుకీ విస్తరిల్లుతూ వచ్చింది. ఇండియాకన్న అధికంగా విస్తరించినది. ఈ నాడు ఈ ప్రపంచంలో గాలి వీస్తున్నతీరే అది అన్నారాయన. గత పోస్ట్ కూడా కొన్ని నెలల క్రితం జారీచేసిన సందేశంలో సామాజిక వ్యవస్థలో మార్పులు, సామాజిక కంట్రోల్స్ గురించి పేర్కొన్నారని ప్రధాని ఉదహరించారు. ఏ విధంగా చూచినా విప్లవవాదిగా భావింపబడని పోప్ అటువంటి అభిప్రాయాలు వ్యక్తపరచారని అటువంటిది, ఇండియాలో కొందరు తీశంకు స్వర్గంలో ఉన్నారు. ఏ కొద్ది మందో ప్రజలను లూటీ చేస్తూంటే చూస్తూ ఊరకొందామా, అని ఆయన అన్నారు.

మాజీ సంస్థానాధీశులకు దేశంలో వస్తున్న మార్పులు నచ్చవు గనక కారు స్వతంత్ర పార్టీని బలపరుస్తున్నారని, ఆ విషయాన్ని కాము అర్థం చేసుకోగలమని ప్రధాని అన్నారు.

ప్రజలందరికి అవసర సౌకర్యాలు కల్పించడానికి ఒకటేమార్గం. సాంఘిక న్యాయసాధన అని, అది సోషలిజంలో అంతర్భాగమని ప్రధాని అన్నారు. అది పిడివాదపు సోషలిజం కానవసరంలేదు. విజ్ఞాన శాస్త్రం, పరిశ్రమలు, సాంకేతిక శాస్త్రం, ప్రతి మానవుడికి సరిపోయే వస్తువుల సన్నిటినీ సృష్టించగలదశకు వచ్చాయిగనుక వేదు. ప్రతిమనిషి సుఖంగా జీవించడానికి అవకాశం ఉన్నదని ఆయన అన్నారు. సుఖజీవనం — ఆర్థికంగా సుఖజీవనాన్ని సత్వరమే కాలాలలో సాధించారని ఆయన అన్నారు.

జలాంతర్గాములపై ఉపగ్రహాలద్వారా నిఘాకు యోచన

అమెరికా పథకం

వాషింగ్టన్ జూన్ 13 (ఎ పి)

రష్యా జలాంతర్గామి కార్యకలాపాల జాడపెట్టడంలో ఉపగ్రహాలను ఉపయోగించే విషయంపై అమెరికా నౌకాదళం పరిశీలిస్తున్నట్టు సెనేట్ సభ్యులకు నిన్న తెలియ వచ్చింది.

ఆకాశంలో "గూఢచరిని" ఉపయోగించే అవకాశాలను గురించి నౌకాదళాధ ఉపమంత్రి శ్రీ జేమ్స్ లేక్‌లిన్ నిన్న సెనేట్ ఉపసంఘం సమావేశంలో తెలిపారు.

నౌకల్లో, జలాంతర్గాములూ ప్రమాదం తెచ్చిపెట్టే అవకాశం ఉంటుంది కాబట్టి శాంతి కాలంలో వాటిపై ఒకకన్నువేసి ఉంచాలని ఆయనఅన్నారు.

కేంద్రపాలిత ప్రాంతాలలో ప్రణాళిక వ్యయం పెరుగుదల

న్యూఢిల్లీ, జూన్ 13 (పి.టి.ఐ)

ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, మణిపూర్, త్రిపుర, అండమాన్ లక్కదీవులలో ప్రణాళికా నిర్వహణ వ్యయం ద్వితీయ ప్రణాళికలోకంటే బాగా అధికమైంది.

ఈ కేంద్రపాలిత ప్రాంతాలలో మొదటి ప్రణాళికపెట్టబడి రు. 1,58.26 లక్షలు, రెండవ ప్రణాళికలో రు. 6,406.44 లక్షలు, కాగా మూడవ ప్రణాళికలో రు. 16,611.85 లక్షలు.

సమితి యాజమాన్యంలో అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ

జనీవా సమావేశంలో ఇండియా ప్రతిపాదన

జెనీవా, జూన్ 13 (రాయిటర్)

ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయాలనిఇండియా నేడు ప్రతిపాదించింది.

వచ్చే సంవత్సరం జరగనున్న వాణిజ్యాభివృద్ధి మహాసభ సన్నాహాలకై ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న 82 రాజ్యాల సంఘ సమావేశంలో భారత ప్రతినిధి పై సూచన చేశారు. థర్డ్ మహాసభరూ పాండి సభాకార్యక్రమంతో వాణిజ్యాభివృద్ధి మహాసభకు ప్రాతిపదిక కావాలని ఆయన అన్నారు.

ప్రాంతీయ అసెంబ్లీలకు కెన్యా మంత్రి హెచ్చరిక

నైరోబి, జూన్ 13 (రాయిటర్)

కెన్యా ప్రభుత్వ అధికారాలను అతిక్రమించడానికి అసెంబ్లీలోని అధ్యక్షుడయినా యత్నిస్తే తగిన చర్య తీసుకోవడం జరుగుతుందని కెన్యా రాజ్యాంగ వ్యవహారాల మంత్రి జోటామ్ యంబో యాన్ని హెచ్చరించారు.

తూర్పు కోస్తా ప్రాంత "ప్రభుత్వాన్ని" ఏర్పాటు చేయడానికి కెన్యా ఆఫ్రికన్ డెమోక్రటిక్ యూనియన్ (కాడు) అనుయాయులు పథకం వేస్తున్నరని పత్రికలలో వచ్చిన వార్తపై వ్యాఖ్యానిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ట్రక్కుతో బండి డీకొన్న ఫలితంగా ఒకరి మరణం

అలహాబాదు సమీపంలో దుస్సంఘటన

అలహాబాదు, జూన్ 13 (పి. టి. ఐ)

ఇక్కడకు ఎనిమిదిమైళ్ళ దూరంలో ఒక బండితో మోటార్ ట్రక్కు డీకొన్న ఫలితంగా ఒక వ్యక్తి మరణించాడు. 15 మంది గాయపడారు.

ఖరీఫ్ ఉద్యమానికి ఈయేడు 28 వేలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు జూన్ 12

1963 లో ఖరీఫ్ ఉద్యమా రాష్ట్రానికిప్రభుత్వం రు 28420 లు మంజూరు చేసినది.

ఈ సంవత్సరం కూడా ఖరీఫ్ ఉద్యమం గతం లోవలెనే సాంద్రవ్యవసాయ కార్యక్రమ రూపంలో అమలు జరుగుతుంది. శ్రీకాకుళం, విశాఖపట్నం, అనంతపురం, కడప, హైదరాబాదు, నల్లగొండ మెదక్, ఆదిలాబాదు ఖమ్మం జిల్లాలలో ప్రతి గ్రామ సేవకుని నర్కి ఒకటేసి రెండేసి గ్రామాలను ఎంపికచేసి ఆ గ్రామాలలోని ఆహార ధాన్యాలు పండించే నీటిపారుదల సౌకర్యాలు భూమికంతటికి ఈ పథకాన్ని వర్తింప చేస్తారు.

1968 ఖరీఫ్ ఉద్యమ సందర్భంలో గత సంవత్సరాలలో వలెనే సాంద్రవ్యవసాయ కార్యక్రమ ప్రాతిపదికపై ఈ ఉద్యమాన్ని చేపడతారు. ఈ ఉద్యమం నిమిత్తమై శ్రీకాకుళం, విశాఖపట్నం, అనంతపురం, కడప, హైదరాబాదు, నల్గొండ, ఆదిలాబాదు, మెదక్, ఖమ్మం జిల్లాలలో ప్రతి గ్రామ సేవకుని నర్కి నుంచి రెండు గ్రామాలను ఎన్నికచేస్తారు ఈ గ్రామాలలో ఆహార పంటల క్రింద నీటి పారుదల తిరిగే వర్తనీ మంతటికి ఈ ఉద్యమాన్ని వర్తింప చేస్తారు.

వివిధ అభివృద్ధికి వ్యవసాయ విధానాలను అవలంబించ తేయడం పట్ల హెచ్చు ప్రాధాన్యత చూపుతూ ఆహారోత్పత్తి పెంపుదలకు ఒక ప్రత్యేకోద్యమాన్ని సాగించడమే ఈ పథకం లక్ష్యం నిర్ణీత గ్రామాలలో విత్తనాలు చల్లేకాలంలో ఈ ఉద్యమాన్ని ప్రారంభిస్తారు.

ప్రభుత్వం ఇప్పుడు రాష్ట్రంలోని పది జిల్లాలకు సాంద్ర వ్యవసాయ పథకం పద్ధతిలో తీవ్రతర వరి సేద్యం పథకాన్ని మంజూరు చేసింది. కాకట్టి, పశ్చిమ గోదావరి జిల్లాలో తీవ్రతర జిల్లా వ్యవసాయ కార్యక్రమం ఇదివరకే వర్తింప చేయబడింది.

నలుగురు బ్రిటిష్ మంత్రులు రాజీనామా చేసే సూచనలు

ప్రొఫ్యూమో ఉదంతంపై మాక్మిలన్ వైఖరికి "నైతిక ఆక్షేపణ"

లండన్ జూన్ 13 (ఎ.పి)

జాన్ ప్రొఫ్యూమో ఉదంతం, దానిపై ప్రధాని మాక్మిలన్ వైఖరిపట్ల నైతిక ఆక్షేపణగా మంత్రి వర్గంనుండి రాజీనామా ఇవ్వాలని కనీసం నలుగురు బ్రిటిష్ మంత్రులు ఆలోచిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఈ విషయాన్ని గురించి ప్రశ్నించగా మాక్మిలన్ సహచరులొకరు "దీన్ని గురించి నేనిదే మొదటిసారి వినడం అని అన్నారు.

ఆహారమంత్రి శ్రీ ఇనాన్ పావెల్, హోమ్‌మంత్రి, హెన్రీబ్రూక్, విద్యామంత్రి సర్ ఎడ్వర్డ్ బాయిల్, గృహనిర్మాణ మంత్రి సర్ హీత్ జోసెఫ్ అనేటు గురు మంత్రులు అయినట్టు తెలుస్తున్నది.

ఈ వ్యవహారంపై మాక్మిలన్ ఇచ్చిన సంజాయిషీని మంత్రివర్గ అత్యవసర సమావేశం ఆమోదించిన (ఏకగ్రీవంగా మాత్రం కాదు) కొన్ని గంటల తర్వాత మాక్మిలన్ నాయకత్వంపై తిరుగుబాటు గురించిన ఈ వార్తలు వచ్చాయి.

మాజీ యుద్ధమంత్రి వ్యవహారాలమంత్రి ప్రోఫానికిశాము బలిఅయ్యామని మాక్మిలన్ ఒప్పుకున్నారు. పావెల్ ప్రభుత్వ విధానాన్ని సమర్థిస్తూ మాక్మిలన్ చేసిన ప్రసంగాన్ని సవాల్ చేశారు ప్రొఫ్యూమో తనరహస్య ప్రణయోదంతాన్ని గురించి అబద్ధమాడినట్టు పార్లమెంట్‌లో నేరాంగీకారం చేసేముందేఆయనను మంత్రి వర్గంలోంచి తొలగించి ఉండవలసినదని ఆయన అభిప్రాయ. సోమవారం నాడు పార్లమెంట్ భద్రతా సమస్యలపై ఈవ్యవహారం ప్రభావాన్ని గురించి చర్చించడానికి ముందే పావెల్ రాజీనామా చేయవచ్చునని తెలుస్తున్నది.

తన నిర్ణయంపై తన నియోజక వర్గంలోని కన్సర్వేటివ్ నాయకులతో సంప్రదించడానికే ఆయన వెళ్ళారు

ఇక బ్రూక్ ఏ నిర్దిష్టమైన కారణంపై రాజీనామా చేస్తున్నాడో తెలియడం లేదు, కాని ప్రొఫ్యూమో ఉదంతానికి సంబంధించిన సమాచారాన్ని తమకు అందజేయకుండా దిగవట్టి ఉంచడంపట్ల ఆయన క్రోధావేశులై ఉన్నట్లు తెలుస్తున్నది. శ్రీ బ్రూక్ హోంమంత్రి కావడం మూలాన పోలీస్ వ్యవహారాలు ఆయనే చూస్తారు.

(సర్ ఎడ్వర్డు, సర్ హీత్ ఇప్పుడిప్పుడే పైకి వస్తున్న యువకులు. నిన్నటి మంత్రివర్గ సమావేశంలో వారు మాట్లాడారో లేదో కూడా తెలియదు.

లండన్ టైమ్స్ మద్దతు

ఈ రాజీనామా వార్తపై సంపాదకీయం వ్రాస్తూ నేటి ఉదయపు సంచికలో "లండన్ టైమ్స్" తిరుగుబాటు మంత్రులు రాజీనామా చేసినట్టయితే వారికి పత్రిక మద్దతు లభించగలదని హామీ ఇచ్చినది.

"ఈ వ్యవహారం వేర్వేరుగ మంత్రులందరికీ పరిణమించుతదని" పత్రిక మంద లింపు ధోరణిలో వ్రాసినది.

"వారేం చేస్తారో యేంచేయరనే విషయంపై కన్సర్వేటివ్ పార్టీ భవితవ్యం, దానిపట్ల యావత్తు దేశ ప్రజల వైఖరి ఆధారపడి ఉండగలదని" పత్రిక హెచ్చరించినది.

జాతి వివక్షతపట లండన్ ఆసియా, ఆఫ్రికా వాసుల ఆక్షేపణ

అమెరికా రాయబార కార్యాలయానికి పిటిషన్ సమర్పణ

లండన్ జూన్ 13 (రాయిటర్)

బర్మింగ్ హామ్, అలబామాలలోని నీగ్రోల పట్ల చూపుతున్న జాతివివక్షతకు నిరసన తెలుపుతూ లండన్‌లోని ఆసియా ఆఫ్రికా వెస్ట్‌ఇండీస్ వాసుల ప్రతినిధులు నేడు అమెరికా రాయబారి కార్యాలయానికి పిటిషన్ అందజేశారు.

శ్వేతజాతీయ రంగుజాతుల వారు మొత్తం పదుగురు రాయబార కార్యాలయ అధికారితో బదునిపాలు మాట్లాడారు.

మితిమీరిన జాతి వివక్షత నిర్మూలనోద్యమ నాయకుడు మెర్డార్ ఎవర్స్ హత్యగర్హనీయమని ఈ పిటిషన్ పేర్కొన్నారు. లండన్‌లోని అమెరికా రాయబారికి దీనిని సమర్పించారు

గొడ్డలితో పోరాడి చిరుతపులిని వధించిన సంఘటన

భుజ్; జూన్ 13 (పి టి ఐ)

ఇక్కడికి సమీపంలోని రైతు ఒకరు పదు అడుగుల ఎత్తుగల చిరుతపులితో పోరాడి వధించిన ఉదంతం నేడు ఇక్కడకు తెలియవచ్చింది.

దౌలత్‌పూర్ గ్రామస్థుడైన విశ్రామ్ అనే వ్యక్తికి బహిరంగ ప్రదేశంలో చిరుతపులి కారసపడింది, ఆ సమయంలో అతనివద్ద గొడ్డలిఉన్నది. చిరుతపులి పంజాదెబ్బలు మాత్రం కాగా తగిలాయి అతనిని భుజ్ ఆసుపత్రిలో చేర్చారు.

వ్యాపార సరళి

కొత్తూరు సీతయ్య గుప్త		
ఫోన్ : 41255		
100 కిలోగా 9ముల తూకం		
గురువారం 14-6-1968		
పన్నబియ్యం కొ:	64-00	72-00
పన్నబియ్యం పా:	68-00	75-00
కొడు బియ్యం	60-00	68-00
వరంగల్ మార్కెట్		
ప్రైమ్	75-00	80-00
అక్కుపట్టు	53-00	57-00
19 కెం బి:	58-00	59-00
ధిల్లి కొగాలు	64-00	66-00
తెల్ల కొన్నలు	42-00	47-00
పర్పకొన్నలు	82-00	88-50
తప్పి 2 రకం	85-50	86-50
పసుపు	145-00	148-00
పెద్ద కందులు	64-00	68-00
ఎర్ర కందులు	58-00	60-50
పెసలు	43-00	45-00
మినుములు	70-00	78-25
పెసగలు	44-00	46-00
ఉలవలు	80-50	81-00
శెనగలు	95-00	108-00
మిర్చి	225-00	318-00
చింతపండు కొ:	46-00	80-00
ఉల్లిగడ్డ	20-00	28-00
గోధుమలు బా:	60-00	68-00
మక్క గోధుమలు	50-00	54-00
నువులు	46-00	47-50
నువ్వులు	95-00	112-00
యిలాకి పలుకు	74-00	82-00
పిడి యిలాకి	99-00	112-00
ఆముదాలు	56-00	67-00
పసుపుగింజలు	86-50	88-50
మూకె	18-87	—
పెద్ద కందిపప్పు	85-00	90-00
చిన్న కందిపప్పు	78-50	80-00
మినుప పప్పు	100-00	105-00
పెసర పప్పు	36-00	38-00
పెసగ పప్పు	68-00	76-00
పరి పెసగ పప్పు	78-00	75-00
అంక పప్పు	48-00	50-00
ధనియాలు	72-00	80-00
ఇలాకాయి		62-00
బొంబాయి మార్కెట్		
బొంబాయి జూన్ 18		
బులియన్ కొండ రెడి	225-00	
పుదీన	100-00	
పాదరసం	2400	
కర్పూరం	15.50	
లవంగాలు	810-00	
మిరియాలు	148-00	
రాగితుక్కు	578-00	
ఏలం	205-00	
తగరం	230-00	
నూనె గింజలు రెడి		
వేరుశెనగ పిడది	47-25	
నిజాం	48-50	
కోరమాండల్ రెడి	49-50	
నూనెగింజలు (బాయిదా)		
అవిసె పిడది	87-62	
చిన్నది	86-00	
ఆముదాలు (కుదాపు)	82-00	
" పిడది	80-50	
వేరుశెనగ నూనె రెడి	19-00	
అవిసెనూనె	14-90	
కొబ్బరినూనె	27-75	
ఆముదం (మొదటిరకం)	14-00	
" (రెండవరకం)	12-55	

నేడు ఉదయం 11 గంటల నుంచి

ఆడవాళ్ళు ఆదర్శంగా చూచే గొప్ప తల్లులు

విద్యార్థులు మెచ్చుకునే ప్రేమ జంటలు

మగవారి బాగోగుల ప్రతిరూపంగా కేరకర్ డాక్టర్

భానుమతి
జి వరలక్ష్మి
ఎన్. జానకి

వాసంతి - హరినాథ్
గిరిజ - చలం

గుమ్మడి

రేంగి, రమణారెడ్డి, నాగయ్య. కె వి.ఎస్. శర్మ, రాజు మొ॥ వారితో

ఉత్తమ తెలుగు కుటుంబపు సమస్యా చిత్రంలో

అనుపించి-మీకు ఆనందం కలిగిస్తారు ! !

సంగీతం:
పెద్దాల

రచన:
ఆత్రేయ

పాటలు:
ఆత్రేయ, మల్లాది
కొసరాజు,
సి నారాయణరెడ్డి

కెమెరా:
సి. నాగేశ్వరరావు

సాగర్ & ప్యారడైజ్
హైదరాబాద్ (ఎయిర్ కండిషన్డ్) సికిందరాబాద్

రోజూ 4 ఆటలు
ఉదయం 11 గం॥
పగలు 2-30 6.00
రాత్రి 9-30 గంటల

లక్ష్మి టాకీస్ - వరంగల్ & రోజ్ టాకీస్ - కరీంనగర్
రోజూ 4 ఆటలు రోజూ 3 ఆటలు

—వాణి రిలీ



ఇంకా

రాజరాజేశ్వరి మోహన్ సుందర్
వరంగల్ నిజామాబాద్ ఖమ్మం

Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad, Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E. Editor: Gora Sastry.